NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, మంగళవారం 8-10-2024 సంపుటి : 15 సంచిక : 101, పేజీలు 12 వెల : 4/-




3 లో..

**చివరి అరగంటలో కొనుగోళ్లు.. 26వేల ఎగువన నిఫ్టీ**



3 లో..

**వారం రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఫట్**

## కార్మికులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్..

- కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే లక్ష్యం
- పింఛన్ దారులకు న్యాయం చేస్తా
- బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గించండి
- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సింగరేణిని బీఆర్ఎస్ నిర్వీర్యం చేసిందని, కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్? లో సింగరేణి కార్మికులకు బోనస్? చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ?ప్రభుత్వం ప్రకటనలే పరిమితం కాకుండా సింగరేణిలో వచ్చిన లాభాల్లో కార్మికులకు బోనస్? ను పండుగ కంటే ముందే ఇచ్చామన్నారు. సింగరేణి కార్మికుల అన్ని అవసరాలను తీరుస్తామన్నారు.



## వచ్చే ఆరు నెలల్లో వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా మారుస్తాం



నూఢిల్లీ నీలగిరి వార్త ప్రతినిధి

– వచ్చే ఆరు నెలల్లో భారత్ ను వామపక్ష ఉగ్రవాద రహిత దేశంగా మార్చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మరోసారి ఉద్ఘాటించారు. చత్తీస్‌గఢ్ అబుజ్ మడ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్, 31 మంది కీలక మావోయిస్టుల మృతి ఘటన నేపథ్యంలో .. నక్సల్ ప్రభావిత రాష్ట్రాల సీఎంలు, హెూంమంత్రులు, ఉన్నత పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒకరకంగా మావోయిస్టులే టార్గెట్?గా కేంద్ర ప్రభుత్వం తన చర్యల వేగాన్ని పెంచింది. ఈ స్థితిలో సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్?లో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర హెూంశాఖ సమీక్ష సమావేశమయ్యారు. ఈ సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు, చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.

## హీరో నాగార్జున పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి



తెలంగాణ మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు అక్కినేని నాగార్జున వేసిన పిటిషన్?పై నాంపల్లి మనోరంజన్ కోర్టులో ఇవాళ(సోమవారం) విచారణ జరిగింది. నాగార్జున తరపున వాదనలను సీనియర్ కౌన్సిల్ అశోక్ రెడ్డి వినిపించారు. రేపు (మంగళవారం) పిటిషనర్ నాగార్జున స్టేట్మెంట్ రికార్డ్ చేస్తామని కోర్ట్ తెలిపింది. రేపు కోర్ట్?కు నాగార్జున హాజరు కానున్నారు. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలని రేపే నమోదు చేయాలని నాగార్జున తరపున న్యాయవాది అశోక్ రెడ్డి కోరారు. తదుపరి విచారణను నాంపల్లి కోర్ట్ రేపటికి వాయిదా వేసింది.



## కాంగ్రెస్ మోసాలను నిలదీయండి

హైదరాబాద్? :నీలగిరి వార్త ప్రతినిధి

గత ఏడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు, రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు బంధును నిలిపివేశారు, రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారు.. అని పేర్కొన్నారు.

**దోస్తులతో కలిసి చర్చించండి..**

ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారు.. పది నెలలు గడిచాయి అతీ గతీ లేదు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారు.. అని వెల్లడించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ – బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించండని తెలిపారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడిక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

## బొగ్గుగనిలో భారీ పేలుడు.. ఏడుగురు కార్మికులు మృతి





హైదరాబాద్? :నీలగిరి వార్త ప్రతినిధి

భారీ పేలుడులో ఏడుగురు కార్మికులు మృతి చెందిన చెందిన ఘటన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చోటు చేసుకుంది. బీర్‌భూమ్ జిల్లాలోని ఖోరాషోల్ బ్లాక్ వదులియా గ్రామంలోని ఓ ప్రైవేట్ బొగ్గు గనిలో పేలుడు సంభవించింది. సోమవారం ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. ఏడుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని సమాచారం. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గంగారామ్‌చక్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కొలీరీ కంపెనీ పేరుగల బొగ్గు గనిలో క్రషింగ్ సమయంలో బాంబు పేలింది. భారీ శబ్దాలు రావడంతో పలువురు కార్మికులు, అధికారులు అక్కడి నుంచి సురక్షిత ప్రదేశానికి పరుగులు తీశారు. ఘటన తరువాత ఆ ప్రాంతంలో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. బొగ్గుగని సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలు ధ్వంసమయ్యాయి.

## సీఎం చంద్రబాబును కలవనున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మరికాసేపట్లో సమావేశం కానున్నారు. ఇవాళ ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న చంద్రబాబు ఇప్పటికే హైదరాబాద్‌లోని తన జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకున్నారు. దీంతో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణా?రావు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా?రెడ్డి ఆయనతో భేటీ కానున్నారు. చంద్రబాబును కలిసి మల్లారెడ్డి మనవరాలు శ్రేయరెడ్డి పెళ్లికి ఆహ్వానించనున్నారు. గతంలో మల్లారెడ్డి, మాధవరం కృష్ణా?రావు, తీగల కృష్ణా?రెడ్డి టీడీపీలో పనిచేసిన విషయం తెలిసిందే. కానీ, ఆ తర్వాత టీడీపీకి గుడ్‌బై చెప్పారు. మల్లారెడ్డి మనవరాలు పెళ్లి కారణంగా చాలా కాలం తర్వాత మళ్లీ టీడీపీ అధినేతను కలవబోతున్నారు.





## వరద బాధితులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు : నారాయణ

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

ప్రధాని మోదీ విదేశీ పర్యటనలతో ఎలాంటి ప్రయోజనం లేదని, బిహార్‌లో జనం వరదలతో అల్లాడిపోతుంటే కనీసం సందర్శించలేదని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బిహార్‌లో 22 జిల్లాల్లో వరద బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా 12 జిల్లాల్లో తీవ్రంగా నష్టం జరిగింది. దాదాపు నాలుగైదు లక్షల మంది కుటుంబాలు బయటకు వచ్చేశారు. కొన్ని ఇల్లు నీళ్లలోనే ఉండిపోయాయన్నారు. బిహార్ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల పంట పూర్తిగా నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో కొట్టుకుపోయిన కొంతమంది శవాలను కూడా గుర్తుపట్టలేని పరిస్థితిలో ఉన్నాయి. ఇంత భయానక పరిస్థితుల్లో కూడా మోదీ పర్యటన చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ప్రతీ ఒక్కరు బీసీ సంక్షేమ గౌరవాన్ని కాపాడాలి

హైదరాబాద్, : నీలగిరి వార్త ప్రతినిధి

నగరంలోని బంజారాహిల్స్ కొమురంభీమ్ భవన్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశం సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుకులాల పరిస్థితి పై ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో హాస్టల్స్, గురుకులాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి అడిగి తెలుసుకున్నారు.



# మహాచండీ అవతారంలో దుర్గమ్మ



విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు మహాచండీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణకు మహాలక్ష్మీ, మహాకాళీ, మహా సరస్వతి త్రిశక్తి స్వరూపిణిగా శ్రీ మహాచండీ అమ్మవారు ఉద్భవించారు. శ్రీ చండీ అమ్మవారిలో అనేక మంది దేవతలు కొలువై ఉన్నారు. శ్రీ మహాచండీ అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారడంతో పాటు ఏ కోరికలతో ప్రార్థిస్తామో అవన్నీ సత్వరమే లభిస్తాయనేది భక్తజనుల నమ్మకం. ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# లారీ ఢీకొనడంతో ఇద్దరు దుర్మరణం

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాద్ మీర్‌పేట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం టీకేఆర్ కమాన్ దగ్గర వేగంగా అత్యంత వేగంగా వచ్చిన ఓ లారీ, ఇద్దరిని ఢీకొట్టింది. వారి మీదనుంచి దూసుకెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా నుజ్జునుజ్జయినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. వివరాలు సేకరించి మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జానీ మాస్టర్‌కు అత్యవసర బెయిల్

## రద్దు చేయాలంటూ పోలీసుల పిటిషన్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు కోర్టును కోరనున్నారు. ఈ మేరకు రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. జానీ మాస్టర్ జాతీయ అవార్డు తీసుకునేందుకు ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్‌ను ఇటీవల కోర్టు మంజూరు చేసింది. ఆయనకు అవార్డును తాత్కాలికంగా నిలిపివేసిన దృష్ట్యా బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేయనున్నారు. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా జానీ మాస్టర్ ఎంపికయ్యారు. ఈ నెల 8న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్య దర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ ప్రకటించింది.

# తిరుమలకు భారీగా భక్తుల రాక

## దర్శనానికి 24 గంటల సమయం

తిరుమల

తిరుమలలో జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడుతున్నాయి. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులతో కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి కృష్ణాతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు.

# కార్మికులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్..

## కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే లక్ష్యం
## పింఛన్ దారులకు న్యాయం చేస్తా
## బొగ్గు ఉత్పత్తి ఖర్చు తగ్గించండి
## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి
## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

సింగరేణిని బీఆర్ఎస్ నిర్వీర్యం చేసిందని, కార్మికుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్? లో సింగరేణి కార్మికులకు బోనస్? చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ?ప్రభుత్వం ప్రకటనలే పరిమితం కాకుండా సింగరేణిలో వచ్చిన లాభాల్లో కార్మికులకు బోనస్? ను పండుగ కంటే ముందే ఇచ్చామన్నారు. సింగరేణి కార్మికుల అన్ని అవసరాలను తీరుస్తామన్నారు.

### సింగరేణి సంస్థ కార్మికుల ఆస్తి

సింగరేణి సంస్థ కార్మికులదని, సింగరేణి ఆస్తి కార్మికులదని, కేవలం వాళ్లని నిలబెట్టి ముందుకు తీసుకెళ్లే బాధ్యత మాత్రమే ప్రభుత్వానిదని డిప్యూటి సీఎం అన్నారు. సింగరేణిని కాపాడుకుంటూ సంస్థ ఆధీనంలోని ఒక్క మైన్‌ని కూడా బయటకు పోకుండా చూసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్మికులను నిలబట్టడానికి ఏం చేయడానికైనా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అవసరమైతే కేంద్రంతో కూడా మాట్లాడతామని హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులకు చెక్కుల పంపిణీ చేశారు.

### ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

ప్రభుత్వ రంగ సంస్థలకు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని భట్టి విక్రమార్క అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని%ా% కాంగ్రెస్? ప్రభుత్వం రూ. 400 కోట్లు ఇచ్చి జీవం పోషించిందని చెప్పారు. కార్మికులకు వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్మికుల అభివృద్ధికి కాంగ్రెస్? ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్?ఎస్? ప్రభుత్వం అరకొరగా పంచితే.. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చిన లాభాలను అధికారికంగా ప్రకటించిందని చెప్పారు. కార్మికుల అభివృద్ధికి ఎంత కేటాయిస్తున్నామో పబ్లిక్‌గా చెప్పామన్నారు. సింగరేణి బొగ్గు తవ్వకాల ఖర్చు తగ్గించాలని సూచించారు.

### ప్రతి బొగ్గు బావి దగ్గర దసరా

ప్రతి బొగ్గు బావి దగ్గర దసరా పండుగ నిర్వహించాలని, ముందుగా కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సింగరేణి భవిష్యత్తును నిర?యించే అధికారం కార్మికులదేనన్నారు. కాంట్రాక్ట్? కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుందంటూ%ా% వారి జీతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సింగరేణి సెగ్మెంట్?లలో పైలట్? ప్రాజెక్ట్? యంగ్? ఇండియా స్కూల్స్?ను ప్రారంభిస్తామన్నారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్? విషయాన్ని పరిశీలించి వారికి కూడా న్యాయం చేస్తామన్నారు.

### కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి

ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ మొట్టమొదటిసారిగా అత్యధిక బొగ్గు ఉత్పత్తితోపాటు అత్యధిక లాభాలను కూడా గడించడం హర్షించదగిన విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వం అని, కార్మికులందరికీ కచ్చితంగా అండగా ఉంటుందని చెప్పారు. సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందరరేగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనస్సుతో కష్టపడిన కార్మికులకు బోనస్ ప్రకటించడం, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా తొలిసారి బోనస్ అందించడం గొప్ప విషయం అన్నారు.

# రుణమాఫీపై ప్రధాని మరోమారు విమర్శలు

## వివరాలతో లేక రాసిన సిఎం రేవంత్ రెడ్డి
## రైతుల పట్ల మా చిత్తశుద్ధి ఏమిటో నిరూపించాం
## రైతు సంక్షేమానికి కలసి రావాలని ప్రధానికి వినతి

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ..సిఎం రేవంత్ రెడ్డి వివరణాత్మక లేఖను రాసారు. 9 నెలలుగా తెలంగాణలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా తెలంగాణతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతున్నారు. అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతుందని విమర్శలు చేస్తున్నారు. జమ్ముకశ్మీర్, హర్యానా ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా మహారాష్ట్రలో కూడా ఇదే విధమైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ప్రధానమంత్రి చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ లేఖ రాశారు. కాంగ్రెస్ గ్యారెంటీలు అంటే గోల్డెన్ గ్యారెంటీలుగా ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రధానికి వివరించారు. ఆ వివరాలను ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్టు చేశారు. ల్గ÷తులను కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో నిలువునా మోసం చేసిందన్న ప్రధానమంత్రి విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం 22,22,067 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో 17,869.22 కోట్లు రూపాయలు వేసినట్టు గుర్తు చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం ఉన్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. వారి త్వరలోనే రుణమాఫీ చేయబోతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో హామీ అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. రుణమాఫీ విషయంలో కూడా కట్టుబడి మొదటి విడత రుణమాఫీని జులై 18న చేసినట్టు పేర్కొన్నారు. మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో 6034.97కోట్ల రూపాయలను వేశామని తెలిపారు. రెండో విడత కింద 6190.01 కోట్లు జమ చేశామని వివరించారు. ఆగస్టు 15న మూడో విడత 5644.24 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. అంకిత భావంతో వాళ్లకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని తెలిపారు. వారిపై అప్పుల ఒత్తిడి లేకుండా చేయడమే ధ్యేయంగా పాలసీలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు కావాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇద్దరం కలిసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొదించే ప్రయత్నాలు చేద్దామని పిలుపునిచ్చారు. తాము రైతులకు ఏం చేశామో అన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. అవే తమ చిత్తశుద్ధిని తెలియజేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రలో శనివారం జరిగిన ఒక బహిరంగ సభలో మీరు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, దాని అమలు కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని అన్నారు. మీ ప్రకటన నాకు చాలా బాధ కలిగించింది. అది వాస్తవ విరుద్ధంగా ఉంది. మీకు పూర్తి నిజాలను గణాంకాలు సహా వివరిస్తున్నాను అని వెల్లడించారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించి, అప్పుల ఒత్తిడి లేకుండా వారు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలలో కీలక భూమిక పోషించేందుకు దోహదపడుతుందని నమ్ముతున్నాను. రూ.రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలను ప్రభుత్వం జమ చేస్తుంది. కష్టజీవులైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిర్ణీత కాలపరిమితితో పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లను కేటాయించింది. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు వెచ్చించేందుకు సిద్ధమయింది. రైతుల సంక్షేమానికే మా ప్రాధాన్యం. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ఇద్దరం కలిసి అడుగులు వేద్దాం. రుణమాఫీకి సంబంధించిన అధికారిక సమాచారం మా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంది. మా పారదర్శకతను తెలియజేసేందుకు ఈ వివరాలు మీకు పంపుతున్నాను. రైతుల అభ్యున్నతికి మేం చేస్తున్న ప్రయత్నాలు మా చిత్తశుద్ధిని చాటుతున్నాయని బలంగా నమ్ముతున్నాను. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వడంలో మా కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు మీ సహకారం, మార్గదర్శకత్వం కావాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

## ఉల్లి, టమాటా ధరల మోత

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

సామాన్య జనాలకు కూరగాయల ధరలు షాకిస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇందులో ముఖ్యంగా టమాటా కొండెక్కి కూర్చుంది. మార్కెట్‌లో టమాటా ధర రూ.100 పలుకుంది. హోల్‌సేల్ మార్కెట్లు, మండీలలో టమాటా రూ.80 నుంచి రూ.90 వరకు ఉంది. ఇక, ఉల్లిగడ్డ ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో ఉల్లి ధర రూ.80కి చేరింది. అలాగే, కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పున మార్కెట్లలో విక్రయిస్తున్నారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతోనే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. సామాన్య ప్రజలు మాత్రం..కూరగాయల ధరలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాల ప్రభావంతో టమాట ధరలు భారీగా పెరుగుతున్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30 పలికిన ధర ఇప్పుడు రూ.100కు చేరువవుతోంది. ప్రస్తుతం రైతుబజార్లు, హోల్‌సేల్‌లో కిలో టమాట ధర రూ.60-80 ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో రూ.100కు చేరువైంది. డిమాండ్‌కు సరిపడా టమాట రాకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమాట పంట దెబ్బతిందని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని పేర్కొంటున్నారు. సాధారణంగా ఈ సమయంలో టమాట ధరలు తగ్గి.. వేసవిలో పెరుగుతాయి.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# జస్ట్ ఆస్కింగ్!



సమాజంలో కులం- సమాజాంతరాల్లో కులం/ కులంలో కులం- మతంలో కులం/ గుడిలో కులం- బడిలో కులం/ పెళ్లిలో కులం- ప్రేమలో కులం' అంటారు కవి శంబూక. 'జైళ్లలోనూ కులం %-% ఖైదీలకు చెప్పే పనుల్లోనూ కులం' వుందన్న విషయాన్ని 'జై భీమ్' సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపిస్తే, నిజ జీవితంలో వేళ్లూనుకొని వున్న కుల వివక్ష జైళ్లలోనూ వుందని, ఆ వివక్షకు ముగింపు పలకాలని, కులం ఆధారంగా పనిని వేరు చేసి కేటాయించే పద్ధతులను విడనాడాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం%ొ%మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయమైంది.

మనకున్న కులం భాష- సంస్కృతం. దానికి మరో పేరు దేవభాష. 19వ శతాబ్దం వరకూ శూద్ర, పంచములకి చెందిన ఎవ్వరూ ఈ దేవభాషను నేర్చుకోరాదనే పైశాచిక అంశాలుండేవి. మనకున్న కులం ఫిలాసఫీ- బ్రాహ్మణ మతం. దానికి మరో పేరు వేదాంతం. మనకున్న కులచట్టం- మనుధర్మ శాస్త్రం. ఇది వేల ఏళ్లుగా మన భౌతిక, మానసిక జీవితాన్ని

నిర్దాక్షిణ్యంగా శాసిస్తూ వచ్చింది. భారతదేశం నా మాతృభూమి- భారతీయులంతా నా సహోదరులన్న సోదరభావాన్ని%ొ%ఈ కులమతాల సంస్కృతి విషపూరితం చేసింది. తరతరాల మానవ మేధస్సుకు మేకులు కొట్టిన ఈ సంస్కృతి, దేశ ప్రజల ప్రగతికి శిలువ వేసింది. 'నేను పుట్టక ముందే/ దేశద్రోహుల జాబితాలో/ నమోదైంది నా పేరు' అంటారు ఖాదర్

మొహియుద్దీన్. అలాగే..పుట్టుకతో పడిన కుల వివక్ష ముద్ర%ొ% పుట్టుమచ్చలా మరణం వరకూ వెంటాడుతోంది.కుల వ్యవస్థను అసహ్యించుకుంటున్నట్లు నటిస్తూ, అభ్యుదయం గురించి కోతలు కోస్తూ, అంతర్నాటకమాడే ప్రబుద్ధులు నేడు అవతరించారు.

జాతి నరనరాన్ని నమిలివేస్తున్న కులతత్వాన్ని తిరిగి పునరుద్ధరించాలనే మతోన్మాద భావజాలాన్ని సనాతన ధర్మం అంటూ భుజానికెత్తుకోవడం అంటే%ొ% ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను నిరంకుశంగా అణగదొక్కడం కాదా? సనాతన ధర్మం, హిందూ సంస్కృతి వంటి అర్థం తెలియని పదాలను వల్లెవేస్తారేగాని, ఆ ధర్మాల లోతుగాని, మతం ఎత్తిన అవతారాలుగాని తెలుసుకోరు. 'మానుతున్న గాయాన్ని మళ్లీ ఎవరో కెలికారు/ ఎవరో స్వేచ్ఛను యాభై ఏళ్లలోపే పరీక్షకు నిలబెట్టారు' అంటారు కవి యాకూబ్. 'భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, దేశ సమగ్రతను కాపాడుతానని, పక్షపాతం లేకుండా ప్రజలందరికీ న్యాయం చేస్తా'నని ప్రమాణం చేసిన వ్యక్తి, ఇప్పుడు తానొక మత ప్రతినిధిగా, సనాతన ధర్మ పరిరక్షకునిగా ప్రకటించుకోవడం చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించడం కాదా? రాజ్యాంగబద్ధంగా ప్రజలిచ్చిన పదవిని అవమానించడం కాదా? సనాతన ధర్మానికి ప్రాతిపదిక- కులం. సనాతన ధర్మాన్ని ప్రబోధించే ధర్మశాస్త్రాల్లో శూద్ర- పంచములపై అమలుజేయబడ్డ నిషేధాలు- సాంఘిక కిరాతకత్వానికి చిహ్నాలు కాదా? సనాతన ధర్మాన్ని ప్రబోధించడం అంటే కులవ్యవస్థను ప్రోత్సహించడం కాదా? సనాతన ధర్మం అంటే-దళితులు, గిరిజనులపై తరతరాలుగా పెరిగిపోతున్న అంటరానితనం, కుల వివక్ష, మహిళలపై సాగుతున్న అణచివేతకు దన్నుగా నిలవడం కాదా? 'జస్ట్ ఆస్కింగ్ అంటున్నారు ప్రజలు. గుర్రం జాషువా ఒకసభలో గొంతెత్తి పద్యం చదివితే, అదే సభలో వున్న 'కవి సామ్రాట్' బిరుదాంకితుడైన ఒకాయన 'జాషువా గారు పంచమ స్వరంలో చదివిన పద్యం ఆ పాత మధురంగా వుంది' అన్నాడట. జాషువా పంచముడనే విషయాన్ని సభలో కూడా ఎత్తిపొడవడమే ఆయన ఉద్దేశం.. అంటూ 'ఆధునిక యుగంలో కుల వ్యవస్థ' అనే పుస్తకంలో పేర్కొన్నాడు సీవీ. లౌకికతత్వాన్ని గౌరవించాల్సిన ఒక మంత్రి%ొ%'సూడో సెక్యులరిజం' అంటూ చులకనగా మాట్లాడటం, మీద ఒక జాతిని నిర్మించలేదు. ఒక నీతిని నిర్మించలేదు' అంటారు అంబేద్కర్.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# మార్కెట్లలో అధిక ఆశతో భారీ నష్టం

### ప్రమాదకరంగా ఎఫ్అండ్ ఓ ట్రేడింగ్
### మూడేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఆవిరి
### ఒక్కొక్కరికి సగటున రూ.1.60 లక్షల దెబ్బ
### యువతలో పెరిగిన ట్రేడింగ్ వ్యసనం
### 7.2 శాతం మందికే లాభాలు
### సెబీ రిపోర్ట్‌లో వెల్లడి

**ముంబయి :**

స్టాక్ మార్కెట్లలో అధిక ఆశలతో ట్రేడింగ్ చేస్తున్న ఇన్వెస్టర్లు భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నారు. ముఖ్యంగా అధిక రిస్కు కలిగిన ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఒ) ట్రేడింగ్ అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ విభాగంలో కేవలం మూడేళ్లలోనే పెట్టుబడులు పెట్టిన వారిలో 1.13 కోట్ల మంది మొత్తంగా రూ.1.81 లక్షల కోట్లు పోగొట్టుకున్నారు. 2021-22 నుంచి 2023-24 మధ్య మూడేళ్ల కాలంలో సగటున ఇన్వెస్టర్ రూ.1.60 లక్షలు పోగొట్టుకున్నారని సెబీ సోమవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. టాప్ 15 బోకర్ల సమాచారం ఆధారంగా సెబీ ఈ రిపోర్ట్‌ను తయారు చేసింది. ఇది మొత్తం రిటైలర్లలో దాదాపు 90 శాతం. ఆ వివరాలు.."వ్యకిగత కేటగిరీ ఇన్వెస్టర్లలో మూడేళ్ల కాలంలో సగటున ఒక్కో మదుపరి రూ.1.60 లక్షల నష్టాన్ని చవిచూశారు. లాభాలు ఆర్జించిన వారి సగటు విలువ రూ.3లక్షలుగా నమోదయ్యింది. గడిచిన మూడేళ్లలో 93 శాతం రిటైల్ ట్రేడర్లు (కోటి పైగా మంది) సగటున రూ.2 లక్షల నష్టాన్ని చవి చూశారు. అత్యధికంగా నష్టాలు చవి చూసిన 3.5 శాతానికి సమానమైన 4 లక్షల మంది సగటున రూ.28 లక్షలు పోగొట్టుకోవడం గమనార్హం.గత మూడు సంవత్సరాలలో కేవలం 7.2 శాతం వ్యక్తిగత ఎఫ్అండ్ఒ ట్రేడర్స్ మాత్రమే లాభాలు ఆర్జించారు. ఈ నివేదికను జనవరి 2023లోని సెబీ రిపోర్ట్‌నకు కొనసాగింపుగా ప్రకటించింది. 2021-22లో 89శాతం వ్యక్తిగత ఈక్విటీ ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు నష్టాలను చవి చూశారు. ఆప్షన్స్ ట్రేడింగ్‌లో రోజులో 1 శాతం రాబడిని పొందడం సులభమని మార్కెట్ల పట్ల అధిక అవగాహన, సోషల్ మీడియా వేదికల్లో ఆర్థిక ప్రభావితులు (ఇన్‌ఫ్లూయెన్సర్లు) తప్పుగా అమ్మడం వంటి వాటి మధ్య ఎఫ్అండ్ఒ మార్కెట్‌లో విలువలు విపరీతంగా పెరుగుదలను చూశాయి. దలాల్ స్ట్రీట్‌లోని రిటైల్ వ్యాపారుల సంఖ్య రెండేళ్లలో దాదాపు రెండింతలు పెరిగింది. 2021-22లో 51 లక్షల రిటైల్ ఇన్వెస్టర్లకు పెరగ్గా.. 2023-24లో 96 లక్షలకు చేరింది. నిపుణుల ప్యానెల్ సిఫార్సుల ఆధారంగా.. సెబీ గత నెలలో రిటైల్ వ్యాపారులను ఎఫ్అండ్ఒ వ్యసనం నుండి రక్షించడానికి ఏడు దశల విధానంతో ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. దీనిని వారెన్ బఫెట్ "ఆర్థిక విధ్వంసక ఆయుధాలు"గా అభివర్ణించారు.

#### కోటీశ్వర్లకు సగటున రూ.17.2 లక్షల దెబ్బ

మూడేళ్లలో మొత్తం ఎఫ్అండ్ఒ ట్రేడర్లలో 99.4 శాతం మంది ఇన్వెస్టర్లు రూ.1 లక్షలోపు టర్నోవర్ కలిగిన వారే. వీళ్లు రూ.1,003 కోట్ల నష్టాలు చవి చూశారు. రూ.1 కోటి పైగా టర్నోవర్ కలిగిన వారు మొత్తంగా రూ.1,41,641 కోట్లు నష్టపోయారు. 2021-22లో ఎఫ్అండ్ఒ ట్రేడర్లు 42.2 లక్షల మంది ఉండగా.. 2023-24 నాటికి ఈ సంఖ్య 85.7 లక్షలకు చేరింది. సగటు లావాదేవీల సంఖ్య కూడా 27 శాతం పెరిగి ఏడాదికి 870కి చేరాయి. కాగా.. సగటు ట్రేడింగ్ విలువ 9 శాతం తగ్గి రూ.13,055 నుంచి రూ.11,824కు తగ్గింది. 2023-24లో 1.6 లక్షల మంది ట్రేడర్లు రూ.10 కోట్ల పైన ఎఫ్అండ్ఒల్లో ట్రేడింగ్ చేశారు. ఇందులో 93.1 శాతం మంది నష్టాలను మూటగట్టుకున్నారు. సగటు నష్టం రూ.17.2 లక్షలుగా ఉంది." అని సెబీ రిపోర్ట్ తెలిపింది.

#### 43 శాతానికి పెరిగిన యువత

2022-23లో ట్రేడర్లలో 30 ఏళ్ల లోపు వారు 31శాతంగా ఉండగా.. 2023-24లో 43 శాతానికి పెరిగారు. కాగా.. 2023-24లో 93 శాతం మంది యువ ట్రేడర్లు నష్టాలను చవి చూశారు. 60 ఏళ్లు దాటిని వారిలో 79 శాతం మంది నష్టాల పాలయ్యారు. రూ.5 లక్షల లోపు ఆదాయం కలిగిన వారిలో 92.2 శాతం మంది చెడు అనుభవాన్ని ఎదుర్కొన్నారు. ఎఫ్అండ్ఒలో పురుష ట్రేడర్లు 91.9 శాతం మంది నష్టాలను చవి



చూడగా.. మహిళల్లో 86.3 శాతం మంది నష్టాలను ఎదుర్కోవడం విశేషం. 2023-24లో మహిళ ట్రేడర్లు సగటున రూ.75,973 నష్టపోగా.. పురుష ట్రేడర్లు సగటున రూ.88,804 కోల్పోయారు. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ చాలా సున్నితమైందని.. దీని పట్ల రిటైల్ ఇన్వెస్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలిని పదే పదే నిపుణులు సూచిస్తున్నారు. ఫిన్‌ఫ్లూయెన్సర్‌లు పేర్కొన్నప్పటికీ, సెబీ అధ్యయనం ప్రకారం కేవలం 1 శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రమే ఒక్క లక్ష రూపాయల పైనా లాభాలను ఆర్జించగలుగుతున్నారు.

#### వ్యసనంలో 75 శాతం మంది..

వరుసగా రెండేళ్లలో డెరివేటివ్ ట్రేడింగ్‌లో నష్టపోయినప్పటికీ 75 శాతం మంది ఇంకా ట్రేడింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.

# చివరి అరగంటలో కొనుగోళ్లు.. 26వేల ఎగువన నిఫ్టీ




**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు నూతన రికార్డులను చేరాయి. బుధవారం చివరి అర గంటలో కొనుగోళ్ల మద్దతుతో ఎన్ఎస్ఇ నిఫ్టీ ఏకంగా 26,000, బిఎస్ఇ సెన్సెక్స్ 85,000 పాయింట్ల ఎగువన నమోదయ్యాయి. బిఎస్ఇ సెన్సెక్స్ ఇంట్రాడేలో 84,743 కనిష్టాన్ని తాకిన సూచీ.. చివరి అరగంటలో ఒక్కసారిగా పుంజుకుని 85,247 గరిష్ట స్థాయిని తాకింది. తుదకు 256 పాయింట్ల లాభంతో 85,169.87 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 64 పాయింట్ల లాభంతో 26,004 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, ఎన్‌టిపిసి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉండగా.. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, టైటాన్, కోటక్ మహీంద్రా, ఎస్‌బిఐ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

# పలు గెలాక్సీ సిరీస్‌లపై ప్రత్యేక తగ్గింపులు

**గూర్‌గావ్ :**

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్లపై ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తున్నట్లు తెలిపింది.గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఇ అసలు ధర రూ.54,999 కాగా.. దీన్ని రూ.27,999కు అందిస్తున్నట్లు పేర్కొంది. గెలాక్సీ ఎస్ 23 ధరను రూ.74,999 నుండి రూ.37,999కి తగ్గించినట్లు తెలిపింది. రూ.1,09,999 గెలాక్సీ ఎస్23 అల్ట్రాను రూ.69,999కే అందుబాటులో ఉంటుందని పేర్కొంది. గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా అసలు ధర రూ. 1,29,999 కాగా ఇప్పుడు కేవలం రూ.1,09,999కు అందుబాటులో ఉంటుందని తెలిపింది.



# వారం రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఫట్

### దేశంలో మార్కెట్లను వెంటాడిన యుద్ధ భయాలు

**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా రెండోరోజూ యుద్ధ భయాలు కొనసాగాయి. చమురు ధరలు ఒక్కసారిగా పెరగడం, విదేశీ మదుపర్లు తమ ఈక్విటీలను వెనక్కి తీసుకోవడం తదితర పరిణామాలు వారాంతంలోనూ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేశాయి. శుక్రవారం ఉదయం ఓ దశలో మార్కెట్లు పుంజుకున్న ప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత మళ్లీ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 809 పాయింట్లు లేదా 0.98 శాతం పతనమై 81,688కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 200 పాయింట్లు లేదా 0.79 శాతం నష్టంతో 25,050 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల లాభపడి 83,368 గరిష్టాన్ని తాకగా%ొ% మధ్యాహ్నం తర్వాత 81,533 కనిష్టాన్ని తాకింది. వరుసగా ఐదో సెషన్‌లోనూ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. వారాంతం సెషన్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధికంగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, టిసిఎస్ లాభపడ్డాయి. సెన్సెక్స్‌లో 2384 స్టాక్స్ క్షీణించగా, 1564 సూచీలు లాభపడగా, 106 షేర్లు యథాతథంగా ఉన్నాయి.

#### నిఫ్టీ 4.3 శాతం పతనం

ఈ వారంలో ఏ ఒక్క రోజూ సానుకూలత లేకపోవడంతో సెన్సెక్స్ 3,883 పాయింట్లు లేదా 4.5 శాతం క్షీణించగా.. ఎన్ఎస్ఇ 1,128 పాయింట్లు లేదా 4.3 శాతం పతనమయ్యింది. రిలయన్స్ ఇండిస్టీస్ షేర్ 7.31 శాతం పతనమై రూ.2,771.50 వద్ద నమోదైంది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 4 మధ్య బిఎస్ఇ మార్కెట్ కాపిట లైజేషన్ రూ.16.67 లక్షల కోట్లు హరించుకుపోయి. రూ.461.26 లక్షల కోట్లకు పరిమితమైంది. గత మూడు సెషన్లలో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.3.65 బిలియన్ డాలర్ల (రూ.30వేల కోట్లు పైగా) నిధులను తరలించుకుపోయారు. ఎఫ్ఐఐలు చైనా వైపు మొగ్గు చూపుతున్నాయి.



## జానీ మాస్టర్‌కు అత్యవసర బెయిల్

### రద్దు చేయాలంటూ పోలీసుల పిటిషన్

**హైదరాబాద్,** నీలగిరి వార్త ప్రతినిధి

అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు కోర్టును కోరనున్నారు. ఈ మేరకు రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. జానీ మాస్టర్ జాతీయ అవార్డు తీసుకునేందుకు ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్‌ను ఇటీవల కోర్టు మంజూరు చేసింది. ఆయనకు అవార్డును తాత్కాలికంగా నిలిపివేసిన దృష్ట్యా బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేయనున్నారు. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా జానీ మాస్టర్ ఎంపికయ్యారు. ఈ నెల 8న దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్య దర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ ప్రకటించింది.

## జగన్ పుంగనూరు పర్యటన రద్దు

### పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడి

**చిత్తూరు,** నీలగిరి వార్త ప్రతినిధి

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పుంగనూరు పర్యటన రద్దు చేసుకున్నట్టు మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.. చిన్నారి అశ్వియ అంజూమ్ హత్య నేపథ్యంలో.. ఈ నెల 9వ తేదీన అశ్వియ అంజూమ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించేందుకు పుంగనూరు పర్యటనకు వైఎస్ జగన్ సిద్ధమయ్యారు.. అయితే, జగన్ పర్యటన రద్దు చేసుకున్నట్టు పెద్దిరెడ్డి వెల్లడించారు. చిన్నారి మృతి అందరినీ కలచి వేసిందన్న ఆయన.. కర్నూలులో లాగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే జగన్ పుంగనూరు రావాలనుకున్నారు.. అయితే, వైఎస్ జగన్ పర్యటన అనగానే హడావిడిగా ముగ్గురు మంత్రులు పుంగనూరులో పర్యటించారు.. పోలీసులు కూడా ముగ్గురు దోషులను అరెస్టు చూపించారని.. వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాం.. ఈ నేపథ్యంలోనే పుంగనూరు పర్యటనను వైఎస్ జగన్ రద్దు చేసుకున్నట్టు వెల్లడించారు.. ఇక, ఇదే శ్రద్ధ కర్నూలు ఘటన జరిగినప్పుడు చూపించి ఉంటే ఆ అమ్మాయి ఆచూకీ లభించేది అన్నారు పెద్దిరెడ్డి.. మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటిస్తే ఇక రాష్ట్రంలో చర్చ మొదలవుతుందని పుంగనూరు ఘటనపై ప్రభుత్వం వేగంగా స్పందించింది.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయి అని ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ ప్రభుత్వమే దాడులకు ప్రేరేపిస్తుంద న్నారు.. ఇవన్నీ పక్కన బెట్టి ప్రజలు సంక్షేమం అందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. కాగా, చిత్తూరు జిల్లా పుంగనూరులో గత నెల 29వ తేదీన మైనర్ బాలిక అదృశ్యం కేసు కలకలం సృష్టించింది.. రెండు రోజుల పాటు బాలిక కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది.. చివరికి ఈ నెల 2న పుంగనూరులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో బాలిక మృతదేహం బయటపడింది. కానీ, పోలీసులు విచారణలో జాప్యం చేస్తూ వచ్చారని.. ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి.. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పుంగనూరు పర్యటనకు సిద్ధం కావడం.. మరోవైపు.. నిందితులను అరెస్ట్ చేయడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

## ప్రియురాలు మాధురితో కలిసి.. శ్రీవారిని దర్శించుకున్న దువ్వాడ శ్రీనివాస్

**తిరుమల,** నీలగిరి వార్త ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం వైసీపీ మాజీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చాలారోజుల తర్వాత మీడియా ముందుకు వచ్చారు. తన ప్రియురాలు మాధురితో కలిసి మీడియాకు ఫోజులిచ్చారు. సుమారు నెల రోజుల తర్వాత మళ్లీ తన ప్రియురాలు మాధురితో కలిసి దువ్వాడ శ్రీనివాస్ తిరుమల కొండపై కనిపించారు. ఉదయం బ్రేక్ దర్శనం సమయంలో మాధురితో కలిసి దువ్వాడ శ్రీనివాస్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వారిద్దరూ మీడియాకు ఫోజులిచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టెక్కలి నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన దువ్వాడ శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి టీడీపీకి చెందిన అచ్చెన్నాయుడు చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూశారు.ఎన్నికల ముందు నుంచి దువ్వాడ శ్రీనివాస్, దువ్వాడ వాణి మధ్య విబేధాలు తలెత్తాయి. శ్రీనివాస్ కొన్నేళ్లుగా మాధురి అనే మరో మహిళతో ఉంటూ కుటుంబానికి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. విషయం కుటుంబ సభ్యులకు తెలిసినప్పటికీ వైసీపీ అధికారంలో ఉన్నంతకాలం బయటకు పొక్కనీయలేదు. అధికారం పోయిన తర్వాత దువ్వాడ వాణి తన భర్త మరో మహిళతో ఉంటున్న విషయాన్ని బహిర్గతం చేశారు. ప్రస్తుతం ఆస్తుల పంచాయితీ తేలడంతో మాధురితో కలిసి దువ్వాడ శ్రీనివాస్ కలిసి ఉంటున్నట్లు సమాచారం. తాజాగా సోమవారం తిరుమలలో ఇద్దరు కలిసి కనిపించడంతో దువ్వాడ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

### రెండు రాష్ట్రాల్లో నేడు ఓట్ల లెక్కింపు

**న్యూఢిల్లీ,**

జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది. మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదీకూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలున్నాయని స్పష్టం చేశాయి.

# దేవుళ్ళకే పంగనామాలు పెట్టిన దేవాదాయశాఖ

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ ప్రిన్సిపల్ సెక్రెటరీనీ నియమించకపోవడం సిగ్గుచేటు..?

దేవాదాయ శాఖలో బదిలీలలో " నో రూల్స్ "

అన్ని స్థాయిలలో ఏ క్యాడర్ కలిగిన అధికారులకు వారి క్యాడర్ గల పోస్ట్ లను కేటాయించాలి...

ఏసీబి కేసుల్లో పట్టుబడిన అధికారులకు కీలకమైన ఈవో పోస్టులు ...

జీవో నెంబర్ 888 వైలేషన్ ప్రకారం నిబంధనలు తుంగలో తొక్కి అమలు..

దేవాదాయ శాఖకు రెగ్యులర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకంలో 100 రోజులుగా జాప్యం...

దేవాదాయ శాఖ కమిషనర్ ను ఇప్పటికీ బదిలీ చేయని వైనం పై పలు అనుమానాలు...

3నెలల నుండి ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా సత్యనారాయణను నెట్టకొస్తున్న వైనం...

ఎండోమెంట్ యాక్ట్ కు దేవాదాయ శాఖ తూట్లు...

చట్ట విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు...

న్యాయస్థానం నిబంధనలు బేఖాతరు ...

ఏసిబి కేసుల్లో పట్టుబడిన వారికి ఎగ్జిక్యూటివ్ లైన్ (లోకల్ పోస్టులు) ఇవ్వకూడదు ...

దేవాదాయ శాఖలో చట్ట విరుద్ధంగా పోస్టింగులు ...

త్రిపురాంతకం దేవస్థానం గ్రేడ్ -1 పోస్టుకు కు గ్రేట్ -2 ఈవోకు ఇంచార్జీగా ఇంకెనాళ్ళు..?

ఒక్కొక్కరికి రెండు లేదా మూడు ఈఓ పోస్టులు కేటాయిస్తూ అవినీతికి తెర..?

ఖాళీగా ఉన్న 7డీసీ పోస్టులు ఏపీపీఎస్ ద్వారా నోటిఫికేషన్ ఇవ్వని వైనం...

ఆలయ నిర్వహణలో నీచరాజకీయాలు...

**బ్యూరో ఇంచార్జ్(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

ప్రధాన కార్యాలయం(గొల్లపూడి)లో నిబంధనలకు విరుద్ధంగా డిప్యుటేషన్ ఆర్డర్లు ఇచ్చారు.అనధికారిక డిప్యుటేషన్లు చెల్లవని,ఆర్డర్లు రద్దు చేయాలని ఉద్యోగులు విన్నవిస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు.కోర్టు నిబంధనల ప్రకారం ఎగ్జిక్యూటివ్ లైన్ (లోకల్ పోస్టుల)కు ఈ క్రింది " ఆ నలుగురు " అధికారులకు ఇవ్వకూడదు.అయినప్పటీకీ దేవదాయశాఖ నియమ నిబంధనలను బేఖాతరు చేస్తూ గతంలో అక్రమ సంపాదనతో ఏసీబీ అధికారులకు పట్టుబడిన "కె సాగర్ బాబు"కుశ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు కీలకమైన ఈవో పోస్టు అప్పగించడం ఏసీబీ నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వటం తప్పు కాదా..?అలాగే శ్రీ పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కు ఆలయ ఈవోగా "పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి"(వైసీపీకి అవిభక్త అధికారి) నియామకం ఏసీబీ కోర్టు చట్ట విరుద్ధం కాదా..?శ్రీ ఉరుకుంద వీరన్న నరసింహస్వామి దేవస్థానంకు ఆలయ ఈవోగా" ఎం విజయరాజు" నియామకం అవినీతి నిరోధక శాఖ నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధం కాదా..?తిరుపతి రీజినల్ జాయింట్ కమిషనర్ గా "చంద్రశేఖర్ ఆజాద్ "ను (రెగ్యులర్ పోస్ట్) ఉండగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఇంచార్జ్ ఈవోగా మరో అదనపు బాధ్యతలు ఇవ్వడం ఏసీబీ కోర్టు నిబంధనలు ప్రకారంగా చట్ట విరుద్ధం కాదా..?" యం.చక్రధరరావు " కుకోర్టు కంటెంట్ కేసు ఉన్నప్పటికీ ఏ.సీ.గా ,డీ.సీ.గా గడిచిన ఆరు నెలల్లోనే ప్రమోషన్ లు అడ్డగోలుగా ఇచ్చుకుంటూ వెళ్తున్న వైనం తప్పే కదా..?" పెన్మత్స విశ్వనాథరాజు "(ఏసీ క్యాడర్)కు పిఎంకె చౌట్రీ(రెగ్యులర్ పోస్ట్)ఉండగా మరో ఏసీ క్యాడర్ కలిగిన పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవాలయంకు ఇంచార్జీ ఈవోగా కొనసాగుతూనేతలుపులమ్మ లోవ దేవస్థానం (డీసీ క్యాడర్) మునకు కూడా గడిచిన నాలుగేళ్లుగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తుండడం గమనార్హం." నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి "(ఏసీ క్యాడర్)లో పొన్నూరు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంకు రెగ్యులర్ ఈవో కొనసాగుతూనే జోనల్ విధానం నిబంధనలకు విరుద్ధంగా నంద్యాల జిల్లా(ఉమ్మడి కర్నూల్ జిల్లా)లోని శ్రీ మహానందీశ్వర స్వామి(డీసీ క్యాడర్) దేవస్థానానికి ఇన్చార్జి ఈవోగా అదనపు బాధ్యతలు ఇవ్వడం దేవాదాయ శాఖ నిబంధనలకు చట్ట విరుద్ధం కాదా..?" గోపిశర్మ " ( గ్రేడ్ - 1)నెల్లూరు జిల్లాలో ఒక దేవస్థానానికి విధులను నిర్వర్తిస్తుండగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అమరావతిలో గల అమరేశ్వర స్వామి దేవస్థానంకు ( ఏ.సీ క్యాడర్ )కలిగిన అధికారికి కాకుండా గ్రేడ్ - 1అధికారి అయిన "గోపిశర్మ "కు ఇంచార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలను అప్పగించిన వైనం నిబంధనలను తుంగలోకి తొక్కడమే కదా..?ప్రకాశంజిల్లాలోని త్రిపురాంతకం దేవస్థానం గ్రేడ్ -1 అధికారి రాకుండా గ్రేట్ -2 ఈవో "ఈదుల చెన్నకేశవరెడ్డి"కి అప్పటి వైసిపి ప్రభుత్వం నుండి నేటి ఎన్డీఏ 100 రోజు పరిపాలనలో కూడా కొనసాగుతూనే ఉన్నారు.అందులో ఆంతర్యం ఏమిటి..? రెడ్డికి రూల్స్ వర్తించవా..? గత వైసిపి ప్రభుత్వ హయాం నుండి దేవాదాయ,ధర్మాదాయశాఖకు కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న " ఎస్ సత్యనారాయణ "న్నే అదనపు బాధ్యతలుగా ఇన్చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ కొనసాగుతున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నేటికీ వంద రోజులు పైమాటే అయినప్పటికీ నేటివరకు దేవాదాయ,ధర్మాదాయ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా రెగ్యులర్ అధికారి ని నియమించకపోవడంతో రాష్ట్రంలో అవినీతి పతాక స్థాయికి చేరుకుందని హిందూ పరిరక్షణ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### దేవాలయ శాఖలో అనుకూల బదిలీలను ప్రక్షాళన చేయాలి : పులుగుజ్జు సురేష్

### దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీగా రెగ్యులర్ ఐఏఎస్ ను నియమించాలి...

ఎటువంటి ఆధారం లేనటువంటి తిరుపతి లడ్డు విషయం పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గగ్గోలు పెడుతున్నప్పటికీ,సాక్షాత్తు దేవాలయ ధర్మాదాయ శాఖలో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాల పైన ఆరోపణలు ఎదుర్కోవడమే కాకుండా ఏకంగా ఏసీబీ సోదాలలో పట్టుబడినటువంటి కొందరు అధికారులకు మళ్లీ అదే దేవాదాయ శాఖలో ప్రాముఖ్యమైనటువంటి పోస్టులను మరలా ఎలా ఇస్తారు..? పైసలిస్తే శాఖపరమైన అర్హత లేనటువంటి అధికారులను ఉన్నత స్థాయి పోస్టింగులకు ఎలా ప్రమోట్ చేస్తారు అంటూ పీపుల్స్ యాక్షన్



ఫోరం ఇండియా వ్యవస్థాపకులు,సామాజిక విశ్లేషకులు పులుగుజ్జు సురేష్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

**ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకులు: పులుగుజ్జు సురేష్**

# మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా

### ప్రబుత్వానికి వ్యక్తిగత ఎజెండా లేదు

### చెరువుల, నాలాల ఆక్రమనలు తొలగించాల్సిందే

### గత పదేళ్లలో నగరం చుట్టూ చెరువుల ఆక్రమణలు

### మూసీ సుందరకీరణలో

### పేదలకు న్యాయం చేస్తున్నాం

### విమర్శలే ఎజెండాగా విపక్షాలు పనిచేస్తున్నాయి

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

**హైదరాబాద్,** నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు.ఇది ప్రజా ప్రభుత్వం..

పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అన్నారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం అని భట్టి వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉందని భట్టి వివరించారు. ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలి. మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశాం. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవి.. వాళ్లు మార్చుకున్నారు. ఇతర దేశాలు నదులను ఆస్తులుగా మార్చుకున్నాయి. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారు? మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు మాకు తెలియజేయా లి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించం. ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నాం. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను ఇస్తున్నాం. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రతిపక్షాలు సలహాలు ఇవ్వాలి. పరిపాలనలో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని భట్టి అన్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు మంగళవారం 08-10-2024





## లలితా దేవి అలంకరణలో భ్రమరాంబ దేవి భక్తులకు దర్శనము



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 7.**

పెద్దదోర్నాల మండలం వై. చెల్లోపల్లి గ్రామం, మోట్ల మల్లికార్జునపురం నందు వెలసిన భ్రమరాంబాదేవి సమేత సిద్ధ మల్లికార్జున స్వామి దేవస్థానమునందు. దేవి శరన్న నవరాత్రులు జరుగుతున్నవి. స్వస్థ శ్రీ చంద్ర మాన క్రోధి నామా సంవత్సర అశ్వయుధ శుద్ధ పంచమి సోమవారము,ఐదవ రోజు నవరాత్రులలో భాగంగాశ్రీ లలితా దేవి అలంకరణలో భ్రమ రాంబిక దేవి. అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ పూజారి అశ్విని కుమార్ వేదమంత్రాలతో, కుంకుమార్చనలు, లలితా సహస్రం,ఖడ్గ సోత్రంలతోఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులందరికి, ప్రజలకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీఅధ్యక్షులు,ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, కార్యదర్శులు,నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్వోసీ మంజూరు





**ఎమ్మిగనూరు నీలగిరి వార్త ( 7అక్టోబర్)**

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నందవరం గ్రామానికి చెందిన బోయ రవితేజ వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డిచేతుల మీదుగా అందజేశారు. అటు బెంగళూరులోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న ఎమ్మిగనూరు మండలం ముగతిపేటకు చెందిన హరికృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజురైన రూ. 3. 50 లక్షల విలువైన ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డిచేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నిందితులు అరెస్ట్



**ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది**

జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డ ముగ్గురు నిందితుల అరెస్ట్.నిందితుల వద్ద నుండి 17 గ్రాముల బంగారం, 123 గ్రాములు వెండి, ఒక ఎల్ఈడి టీవీ, మరియు బైక్ స్వాధీనం.మొత్తం సొత్తు విలువ సుమారు 3,50,000/- రూపాయలు. నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు పోలీసుల నిఘా ఉంటుందని డిఎస్పీ రవిచంద్ర అన్నారు

## లలితా దేవి అలంకరణలో భ్రమరాంబ దేవి భక్తులకు దర్శనం





**పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 7.**

పెద్దదోర్నాల మండలం వై చెర్లోపల్లి గ్రామం, మోట్ల మల్లికార్జునపురం నందు వెలసిన భ్రమరాంబికా దేవి సమేత సిద్ధ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు. దేవి శరన్న నవరాత్రుల భాగంగా ఐదవ రోజు లలితా దేవి అలంకారంలో భ్రమరాంబికా దేవి భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. దోర్నాల గ్రామ వాస్తవ్యులు ఉభయ దాతలుగా ఎరకసాని. దేవయ్య, ధర్మపత్ని సుధా,కుమారుడు రాఘవేంద్ర ధర్మపత్ని అపర[illegible] లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి అశ్విని కుమార్ వేదమంత్రాలతో,లలితా సహస్రం, ఖడ్గ సోత్రముల తో, కుంకుమభిషేకం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు,అధ్యక్షులు, కార్యదర్శులు,నెంబర్లు,భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరికి తీర్థ ప్రసాదములు పంపించేశారు.

# " పులుగుజ్జు సురేష్ " పోరాట ఫలితమే మార్కాపురంజిల్లా....

### ప్రపంచానికి పలక,బలపం అందించింది " మార్కాపురం "

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభినందనలు తెలిపిన " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా "

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

నాడు తూర్పుకు పోతే పడమటి వాళ్ళని,పడమటికి వెళితే తూర్పు వారని అవమానం భరించలేక,ఆహారపు అలవాట్లు, యాస భాషలు వేరుగా ఉండడం వలన అనేకరకాల సాంఘిక సాంస్కృతిక సమస్యలను " మార్కాపురం " ప్రజలు నిత్యం ఎదుర్కోవడం జరిగింది.ఆనాటి నుండి నేటి వరకు మార్కాపురం చుట్టుపక్కల గ్రామ ప్రజలకు ఉపాధి కోసం ఒక కంపెనీ గానీ,నీటి పారుదల కోసం ఒక ప్రాజెక్టుగానీ,కనీసం ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల,విశ్వ విద్యాలయం కూడా ఏర్పాటు చేయలేదన్న విషయం అప్పట్లోనే పీపుల్స్ యాక్షన్ ఫోరం అధ్యక్షులు " పులుగుజ్జు సురేష్ " ఆధ్వర్యంలో సమగ్ర అధ్యయనం చేసి ప్రజల్ని చైతన్యవంతం చేయడాన్నికీ విద్యార్థి దశ నుండే ముందుండి పోరాడారు.వెనుక బాటుకు ప్రధాన కారణం నాయకత్వ లోపంతో పాటు రాజకీయ సంకల్పం లేక,పరిపాలన వ్యవస్థ దూరంగా వుండడమే కారణమని, కడప, కర్నూలు,నెల్లూరు,గుంటూరు జిల్లాలో భాగమై ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేక పోయిన పశ్చిమ ప్రకాశంలో గల మార్కాపురం డివిజన్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించి వెనుక బాటుకు గురైన ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చెయ్యాలని పీపుల్స్ యాక్షన్ ఫోరం అధ్యక్షులు పులిగుజ్జు సురేష్ ఆధ్వర్యంలో గడిచిన 40 ఏళ్ల క్రితమే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు,బైక్ ర్యాలీలు,పాదయాత్రలు,అనేక రకాల అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అంతేకాకుండా " పులుగుజ్జు సురేష్ " వివిధ రకాల ప్రజాసంఘాలతో,ప్రజా ప్రతినిధులతో ప్రజానాయకులతో,కార్యకర్తలు, వివిధ వామపక్ష రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలనే ఉద్దేశంతో " మార్కాపురం జిల్లా సాధన సమితి " ని ఆనాడే ఏర్పాటు చెయ్యడం జరిగింది. మార్కాపురంను జిల్లాకేంద్రంగా ప్రకటించ వలసిన ఆవశ్యకత గురించి ఒక " పరిశోధన పత్రం" కూడా తయారు చేసి,నాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఐ వై ఆర్ కృష్ణా రావుకు,శివరామకృష్ణ కమిటీ కి సమర్పించడం జరిగింది.గ్రామ గ్రామానికి,పల్లె పల్లెకు తిరిగి " చైతన్య కార్యక్రమాలు " నిర్వహించడమే కాకుండా,ఆ ప్రాంత నాయకులకు నిద్ర పట్టనియ్యలేదు.ఒక సందరరేలో చేసిన పోరాటానికి పశ్చిమ ప్రకాశం జిల్లా " జెడ్ పి టి సి " లు జిల్లా పరిషత్ సమావేశంలో చర్చలేవనెత్తడం వలన ప్రకాశం జిల్లా పరిషత్తు మార్కాపురంను జిల్లాకేంద్రం చేయాలని తీర్మానం ప్రవేశపెట్టి,ఆమోదం తెలిపింది. ప్రపంచానికి పలక బలపం అందించిన మార్కాపురంలో ఉన్నత విద్యాలయాలు లేక పెరిగి పోయిన నిరక్షరాస్యత,తాండవించిన నిరుద్యోగంతో పెరిగిపోయిన వలసలు,ఉపాధి అవకాశాల కోసం పొట్టచేత పట్టుకొని మద్రాసు, బెంగుళూరు,హైదరాబాద్,ముంబాయి వంటి మహానగరాలలోని మురికివాడల్లోనివసిస్తున్నతీరునుప్రభుత్వందృష్టికి తీసుకెళ్లడం జరుగుతునప్పటికీ నాటి కొందరు ప్రజాపాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కేంద్ర ప్రకటన మరింత ఆలస్యమయిందన్నారు.

నాడు కొందరు అసమర్ధ రాజకీయ పాలకులు పోరాటంలో చొరవ చూపకపోవడం వలన పోరాటానికి ప్రాధాన్యత ఇవ్వక పోవడం వల్ల తగిన గుర్తింపుకు మార్కాపురం జిల్లాగా నోచుకోలేకపోయిందని,ఎంతో ఆలస్యమైనప్పటికీ నేటికీ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అగ్రనేత,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించినందుకు పీపుల్స్ యాక్షన్ ఫోరం నాయకులు పులుగుజ్జు సురేష్, మరియు ఆయన బృందం కొత్తపల్లి విజయకుమార్,చేబ్రోలు ఐజాక్,బింగి బుజ్జి, యద్దనపూడి నవీన్ ,శేఖర్,చాట్ల పవన్ , పిఏఎఫ్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ తదితరులు సర్వత్ర హర్షం వ్యక్తం చేసారు.


మార్కాపురం జిల్లా.. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్ష



## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యస్‌సి చైర్ పర్సన్‌గా డా. చిలక అనిల్ కుమార్ ఎంపిక

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించారు..

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

పశ్చిమ ప్రకాశం ఆశాకిరణం,యువనేత డాక్టర్ చిలక అనిల్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగింది.న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం నుండి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మీడియా సమావేశంలో ప్రకటించడం జరిగింది. ఈ యొక్క పరిణామంతో పశ్చిమ ప్రకాశంలో కాంగ్రెస్ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుంది అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే బడుగు బలహీన వర్గాల ఆశాకిరణంగా యువనేత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిలక అనిల్ కుమార్ అహర్నిశలు శ్రమించి



కాంగ్రెస్ పార్టీలో మరెన్నో శిఖరాలను అధిరోహించాలంటూ దళిత ప్రజా సంఘాల మేధావులు,సామాజిక కార్యకర్తలు సర్వత్ర హర్ష వ్యక్తం చేశారు.

## పొలాలకు వెళ్లే రైతులకు సరైన కల్వర్టు లేక నరకయాతన పడుతూ..

### నాయకులు అధికారులు స్పందించి వెంటనే కల్వర్టును వేయగలరు

### రైతులకు ఇబ్బందికరంగా మారిన రోడ్డు

### వర్షానికి కొట్టుకుపోయిన సిమెంట్ కల్వర్టు

### మరోసారి భారీ వర్షం కురిస్తే ఉన్న రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం

### వంతెన నిర్మించాలని కోరుతున్న రైతులు



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**

వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామ రైతులకు పంట పొలాలకు వెళ్లడానికి వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆ గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. అక్నాపూర్ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామం నుండి పంట పొలాలకు వెళ్లడానికి కొంతమంది రైతులు వాగు దాటి వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది. భారీ వర్షం కురిసినప్పుడల్లా వాగులో వేసిన గుమ్మిలపై ఉన్న సిమెంటు రోడ్డు కొట్టుకుపోయి ఇరువైపులా గోతిపడటం జరుగుతుందన్నారు. భారీ వర్షానికి వాగులో నీటి మొత్తం ఎక్కువ రావటంతో మట్టి కొట్టుకుపోయిన ప్రదేశంలో ప్రతిసారి ఇరు వైపుల మట్టి పోయడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. ఈ వాగు దాటి పంట పొలాలకు వెళ్లడానికి అనేక సమస్యలను అనేకసార్లు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. గ్రామంలోని కొంతమంది ప్రజలు ఉపాధి కల్పన కోసం హైదరాబాద్ ప్రాంతం వెళ్లాలన్న వాగు దాటి వెళ్లవలసిన పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలంలో వాగుకు ఇరువైపులా గోతి పడ్డప్పుడు ఉపాధి కోసం హైదరాబాద్ ప్రాంతానికి ఈ మార్గంలో వెళ్లలేక చుట్టూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులు పండించిన కూరగాయలు కూడా ఈ మార్గం గుండా నే వెళ్ళవలసి ఉన్న వర్షాకాలం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. నామమాత్రంగా వాగులో గుమ్మిలు వేసి వాటిపైన సిమెంట్ రోడ్ వేయడం జరిగింది అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి కొంతమేరకు కొట్టుకుపోవడం జరిగిందన్నారు. మరోసారి భారీ వర్షం కురిస్తే ఉన్న సిసి రోడ్డు తో పాటు గుమ్మిలు కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతు లేనిదే రాజ్యము లేదు, రైతు శ్రేయస్సు కోసం పనిచేయవలసిన అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా ఇటువైపు రాకపోవడం రైతుల కష్టసుఖాలు తెలుసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రామం నుండి అనేకమంది రైతులు వారి పంట పొలాలకు వెళ్ళటానికి తాత్కాలికమైన రోడ్డు కాకుండా శాశ్వతంగా ఉండే విధంగా వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరారు. సంబంధిత అధికారులు స్పందించి రైతు గోస తెలుసుకొని ఇప్పటికైనా అక్నాపూర్ గ్రామ వాగులో వంతెన నిర్మించి రైతును అభివృద్ధి దశలో నడిపించాలని తెలిపారు.



## టీచర్ పోస్టుల భర్తీలో మాదిగలకు ద్రోహం ఎమ్మార్పీఎస్

### వికారాబాద్ జిల్లా నవపేట్ మండల్ సీనియర్ నాయకులు లింగంపల్లి చిట్టి గిద్ద కిష్టయ్య మాదిగ



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్**

సుప్రీం కోర్ట్ తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి. 110. 62టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా అమలు చేయడం మాదిగ జాతికి నమ్మకద్రోయం చేయడమే అవుతుందని నవపేట్ మండల్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు కిష్టయ్య మాదిగ అన్నారు మాదిగల పట్ల మాదిగల పట్ల రేవంత్ రెడ్డి వైఖరి నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించినట్లు ఉందని త్యాగాలు చేసి 30 ఏళ్ల పోరాటం ద్వారా సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ పొలాలు మా దిగలకు అందకుండా అందకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేయ దం దారణమని మాల నాయకుల బ్లాక్ మెయిల్ కు రేవంత్ రెడ్డి భయపడు ఉన్నారని ఇంత అత్యవసరంగా టీచర్ పోస్టులు భర్తీ చెయ్యవలసిన అవసరం లేదని కాంగ్రెస్ లోని మాల నాయకుల ఒత్తిడి మేరకు ఎస్సీ టీచర్ పోస్టుల నీ మాలలకు దోషి పెట్టడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని త్రివ రంగ మండిపడ్డారు దీనికి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు రేవంత్ రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని ఎదుర్కోవడానికి మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు రేవంత్ రెడ్డి వైఖరిని నిరాశిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనాలలో భాగంగా వికారాబాద్ జిల్లా నవాబు పేట మండల్ సీనియర్ నాయకులు చిట్టి గిద్ద కృష్ణయ్య మాదిగ ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# దేవి అమ్మ వారి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యా దవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీ ర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ,శాంతి సౌభాగ్యలతో జీవించాలని పి ఏ సి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మరబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్,కోడిచెర్ల రాములు, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్, శశాంక్, పవన్ కాలనీ వాసులు ,భక్తులు పాల్గొన్నారు.

# బ్యాక్ టు సెరెనిటీ కోర్టుయార్డ్ స్టేకేషన్ రీసార్ట్స్ ప్రారంభోత్సవ పూజ మహోత్సవం






ఇబ్రహీంపట్నం నీలగిరి వార్త (అక్టోబర్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి లోని జనహర్ష నుండి లింగంపల్లి వెళ్లే దారిలో టీపీసీసీ లీగల్ సెల్ రంగా రెడ్డి జిల్లా చైర్మన్, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డు శ్రీవాణి బిక్షపతి గౌడ్ నేత ృత్వంలోని బ్యాక్ టు సెరెనిటీ కోర్టుయార్డ్ స్టేకేషన్ రీసార్ట్స్ ప్రారంభోత్సవ పూజ అదివారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్ బి నగర్ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజ రయ్యారు. ఈ కార్యక్రమం లో తుర్కయం జాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్‌లు కోషిక ఐలయ్య, కళ్యాణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కే. గురునాద్ రెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మూర్తి,వాజిద్, వంశీ ధర్ రెడ్డి, సతీష్ గౌడ్, శేఖర్, టోనీ, సల్మాన్ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో పుల్మామిడి అంగన్వాడి సెంటర్

**సబ్ కలెక్టర్ చెప్పిన పట్టించుకోని అధికారులు**

**ట్యూబ్ లైట్ ఫ్యాన్ విద్యుత్ లేక అంధకారంలో ఉంటున్న అంగన్వాడి సెంటర్**

**సబ్ కలెక్టర్ ఆదేశాలు ఉన్న పట్టించుకోని అధికారులు**

**ఇంకెంతకాలం ఈ దుస్థితి**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
నవాబుపేట్ మండలం

విద్యుత్ సరఫరా లేక అంగన్వాడి సెంటర్లో అంధకారంలో ఉంటున్న నేటికి అనేక ఇబ్బందులు పడుతున్న బాలింతలు చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని అంగన్వాడి సెంటర్లో బాలింతలు చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుం దన్నారు. సెప్టెంబర్ నెల 24వ తేదీన వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ పుల్ మామిడి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆ సెంటర్లో విద్యుత్ సరఫరా లేకపోవడం ట్యూబ్ లైట్ ఫ్యాన్ లేకపోవడంతో సంబంధిత సిబ్బందికి వెంటనే విద్యుత్ సరఫరాతో పాటు ట్యూబ్ లైట్ ఫ్యాన్ బిగించాలని ఆదేశించారు. సుమారు 15 రోజులు గడిచిన గాని ఇప్పటివరకు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడం ఇంతవరకు సమంజసం సంబంధిత అధికారులు ఆలోచించాలన్నారు. ఈ అంగన్వాడి ఒక్క సెంటర్ కాకుండా మండల పరిధిలోని మరిన్ని అంగన్వాడి సెంటర్లలో ఇదే దుస్థితి నెలకొంది అన్నారు. బాలింతలు అంగన్వాడి సెంటర్లలో పౌష్టిక ఆహారం తినే సమయంలో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు అంగన్వాడి సెంటర్ల కోసం ట్యూబ్ లైట్ ఫ్యాన్ ఇచ్చిన కానీ ఇంత వరకు బిగించకపోవడం ఎంత నిర్లక్ష్యంలో సంబంధిత అధికారులు ఉన్నారు ఒకసారి ఆలోచించవలసిన విషయం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి అంగన్వాడి సెంటర్లలో విద్యుత్ సరఫరాతో పాటు ట్యూబ్ లైట్, ఫ్యాన్ బిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# దసరా ఆపరేషన్స్‌పై పోలీస్, రవాణా శాఖల అధికారులతో ఆర్టీసీ సమన్వయ సమావేశం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు ప్రయాణికులను క్షేమంగా సొంతూళ్లకు చేర్చేందుకు టీజీఎస్‌ఆర్టీసీకి సహకరించాలని పోలీస్, రవాణా శాఖల అధికారులను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. గత దసరాతో పోల్చితే ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు వల్ల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని, గతంలో మాదిరిగానే సహాయసహకారాలు అందించాలని ఆయన కోరారు. దసరా ఆపరేషన్స్‌పై హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన పోలీస్, రవాణా శాఖ అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. దసరాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆర్టీసీ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. పండుగ సమయాల్లో ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు టీజీఎస్‌ఆర్టీసీకి పోలీస్, రవాణా శాఖలు ఎంతగానో సహకరిస్తున్నాయని గుర్తు చేశారు. సంస్థవృద్ధిలో పోలీస్, రవాణా శాఖల పాత్ర కూడా ఉందని అన్నారు. పండుగలకు రద్దీ ఎక్కువగా ఉందని వైట్ నంబర్ ప్లేట్ గల ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి.. ఇబ్బందులు పడొద్దని ప్రజలకు సూచించారు. టీజీఎస్‌ఆర్టీసీలో ఎంతో అనుభవం గల డ్రైవర్లు ఉన్నారని, వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తారని చెప్పారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తే తలెత్తే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. "సద్దుల బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కల గకుండా అన్ని ఏర్పాట్లను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంతో రద్దీ దృష్ట్యా గత ఏడాదితో పోల్చితే అదనంగా 600 స్పెషల్ సర్వీసులను తిప్పాలని నిర్ణయించింది. ఈ నెల 9 నుంచి 12 తేది వరకు అధిక రద్దీ ఉండే అవకాశముండటంతో.. ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతోంది. హైదరాబాద్ లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బొరబండ, శంషాబాద్ లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమించాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. ప్రయాణికులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా వలంటీర్లనూ నియమించాం." అని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జేబీఎస్ నుంచి 1602, ఎల్బీనగర్ నుంచి 1193, ఉప్పల్ నుంచి 585, ఆరాంఘర్ నుంచి 451 అదనపు బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. తిరుగు ప్రయాణం రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 13, 14 వ తేదిల్లోనూ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ, దసరా ప్రత్యేక సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ను సంస్థ అధికారిక వెబ్ సైట్ టి ఎస్ ఆర్ టి సి లో చేసుకోవాలని కోరారు. దసరా స్పెషల్ సర్వీసులకు సంబంధించి పూర్తి సమాచారం కోసం టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులు సమయాన్ని వృథా చేసుకోకుండా బస్సుల కదలికలను గుర్తించేందుకు గమ్యం ట్రాకింగ్ యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. హైదరాబాద్ సిటీ అదనపు కమిషనర్(ట్రాఫిక్) విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. పండుగ వేళల్లో టీజీఎస్‌ఆర్టీసీకి తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా సొంతూళ్లకు చేర్చడానికి టీజీఎస్‌ఆర్టీసీ తో సమన్వయంగా పని చేస్తామని చెప్పారు.

ఈ సమన్వయ సమావేశంలో సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డేవిస్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, అశోక్ కుమార్, రాచకొండ ట్రాఫిక్ డీసీపీలు శ్రీనివాసులు, మనోహర్, ట్రాఫిక్ అదనపు డీసీపీలు వీరన్న, ఎండీ మాజిద్, రవాణా శాఖలకు చెందిన ఆర్టీఏలు వాణి, పురుషోత్తం రెడ్డి, సుభాష్ సి రెడ్డితో పాటు టీజీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్ఎంలు శ్రీలత, వరప్రసాద్, కేఎస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# చండీ హోమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పోరేటర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కమిటీ హాల్ లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు శ్రీ చండీ దేవి అవతారంలో విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గా దేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..లోక కంటకులైన రాక్షసులను సంహరించడానికి అమ్మవారు ధరించిన అవతారమే శ్రీ చండీ దేవీ అవతారమని అన్నారు. డివిజన్ లోని కాలనీలలో, బస్తీలలో అమ్మవారిని ప్రతిష్ఠించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు, మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, స్వరూప రాణి, బస్వలింగం, శివయ్య, వెంకటచారీ, శివరామ కృష్ణ , రాధా కృష్ణ మూర్తి, రమేష్, రామనాథ్, వాణి, దీప, వీణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించిన హైదర్ నగర్ కార్పోరేటర్ నార్నె శ్రీనివాస రావు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎం టి శాతవాహన నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కాలనీ వాసులతో కలిసి క్షేత్ర స్థాయి లో స్వయంగా పర్యటించి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకొని కాలనీ లలో స్వయంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల ను కూడా పరిగణలోకి తీసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేశారు.

అదేవిధంగా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్, శానిటేషన్, ట్రాఫిక్ సంభందిత సమస్యలను శాశ్వత పరిష్కారం చూపుతామని



త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి కానీ కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి కానీ తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, డ్రైనేజీ సూపర్వైజర్ ఓం ప్రకాష్ కాలనీ వాసులు రత్న ప్రసాద్, యాది రెడ్డి, రామ కోటేశ్వర రావు, వెంకట్ రావు, కృష్ణ మూర్తి, హనుమంతు రాజు, బాబు రావు, వెంకట్రామి రెడ్డి, ప్రకాష్, చౌదరి, బసవ లింగయ్య, రామ సుబ్బ రెడ్డి నాయకులు నిరంజన్ గౌడ్, నిఖిల్ పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొండంత అండ



**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్‌లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ వద్ద తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్‌లోని వివిధ వార్డులకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది . మొత్తం 69 చెక్కుల గాను దాదాపు 70 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుబాటు లేకపోవడం వలన వారి సూచనల మేరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని రానున్న దసరా పండుగ నేపథ్యంలో చెక్కులను ఆలస్యం చేయకూడదు అనే మంచి ఉద్దేశంతో చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ విజయదశమి పండుగను ఆనందంగా జరుపుకోవాలని అతి త్వరలో రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు అందజేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలు అమలు కొనసాగుతుందని, సంక్షేమం మరియు అభివృద్ధి అనే రెండు ఏజెండాలతో మాత్రమే ప్రజా పాలన కొనసాగుతుందని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ఇక ముందు వికారాబాద్ ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందని రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్లకు అతి త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పీకర్ ప్రసాద్ కుమార్ గారి ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రి శ్రీ.నితిన్ గడ్కారీ ని మన ప్రాంత అభివృద్ధిపై నిధులు కేటాయించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేశారని ప్రక్రియ పూర్తి అయినా వెంబడి పనులు ప్రారంభించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు .

ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ గారు మరియు వారి సిబ్బంది అదేవిదంగా సీనియర్ నాయకులు రత్నా రెడ్డి, అనంత రెడ్డి, కౌన్సిలర్ లు చందర్ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, మరియు నాయకులు ముక్తర్ షరీఫ్,రెడ్యానాయక్,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, రాజు, అసిఫ్, కాలీద్, ఆనంద్, జంగయ్య, నాగరాజు,జిలాని, ప్రవీణ్, రాజు నాయక్, విజయ్ కుమార్, నరేందర్, వివిధ వార్డు లా ఇంచార్జ్ లు పాల్గొన్నారు.



# డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**





అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (అక్టోబర్ 7):

గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిలుక మదుసూదన్ రెడ్డిని సోమవారం ఉదయం బాట సింగారంలోని మార్కెట్ కార్యాలయంలో డ్రాగన్ ఫ్రూట్ రైతుల సమాఖ్య అధ్యక్షులు,జాతీయ హార్టికల్చర్ బోర్డు మెంబర్ వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన డ్రాగన్‌ఫ్రూట్ రైతులు.

# హయత్ నగర్ ఠాణా హౌస్ అదికారి పల్స నాగరాజు గౌడ్‌ని కలిసిన పెద్ద అంబర్ పేట మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్‌లు



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 7):

హయత్ నగర్ ఠాణా హౌస్ అదికారి గా ఇటీవల బాధ్యత లను స్వీకరించిన పల్స నాగరాజ్ గౌడ్‌ని సోమవారం పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం నూతన చైర్ పర్సన్‌గా భాద్యతలను చేపట్టిన పండుగుల జయశ్రీ రాజు ఆద్వర్యంలో కౌన్సిలర్‌లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, పసుల రాజేందర్ ,కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి ,హరిశంకర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# అబ్దుల్లా పూర్ మెట్ మండలం తహసీల్దారు సుదర్శన్ రెడ్డిని కలిసిన పెద్ద అంబర్ పేట మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ లు



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 7):

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం తహసీల్దారు గా ఇటీవల బాధ్యత లను స్వీకరించిన సుదర్శన్ రెడ్డిని సోమవారం పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం నూతన చైర్ పర్సన్‌గా భాద్యతలను చేపట్టిన పండుగుల జయశ్రీ రాజు ఆద్వర్యంలో కౌన్సిలర్‌లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్, వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పరమశివునికి ఇత్తడి నాగపడిగా బహుకరణ

### అభినందించిన దేవాలయ ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు సంపూర్ణ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని పెద్ద రామాలయం నందు శ్రీ మల్లికార్జున స్వామి కి తమళ్ళ వెంకటనారాయణ ధర్మ పత్ని సుగుణ కుమారుడు చైతన్య సాయి ఆ యొక్క పరమశివునికి ఇత్తడి నాగ పడిగా చేయించి బహుకరించడం జరిగిందని ఆలయ ధర్మకర్త పగిడిమర్రి రఘు ు రాములు తెలిపారు. జరిగినది అలాగే స్వామివారికి ఘనంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించడం జరిగిందని దాతగా వ్యవహరించిన చైతన్య సాయిని వారి కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వారి యొక్క కుటుంబ సభ్యులకి ఆ పార్వతీ పరమేశులను ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి మరింత దేవాలయానికి సహకరించాలని ఆయన కోరారు.

# దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలి



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని, అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడాలని, ఎటువంటి కష్టాలు రాకుండా తన భక్తులను చూడాలని పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్ అన్నారు. సోమవారం నాడు దుర్గామాత చండిమాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందరరేగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ నందు నిర్వహించిన చండి హెూమం నందు రాచకొండ శ్రీనివాస్ దంపతులు, చల్లా లక్ష్మికాంత్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి నాగరాజు, బజ్జురి శ్రీనివాస్, వీరవల్లి విజయ్ మరియు ఆలయ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ, ముప్పారపు బాబురావు, సాగర్ , ఆలయ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




దేవరకొండ నీలగిరి వార్త

మహిళలు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం దేవరకొండకు వచ్చిన సందరరేగా ఇందిరా ఫెలో కొర్ర గౌతమి ఆధ్వర్యంలో రూపొందించిన శక్తి అభియాన్ పోస్టర్లను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ,నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి,దేవరకొండ మార్కెట్ చైర్మన్ నాయిని జామున రెడ్డి,తో కలిసి వీటిని ఆవిష్కరించారు. ఈకార్యక్రమం చేపడుతున్న ఇందిరా ఫెలో సభ్యులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న. మాజీ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి .మల్లెపల్లి మండల కంటేస్టడ్ జడ్పీటీసీ ఫర్విన్ బేగం.నజ్మా బేగం. తదితరులు ఉన్నారు.

# దేవరకొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం

### దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాయిని జమున రెడ్డి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ డైరెక్టర్స్ ట్రేడర్స్ ఎక్స్ అఫీషియో సభ్యులు సోమవారం 10:30కు అధికారికంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో (డి ఎం ఓ) జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ఛాయాదేవి మార్కెటింగ్ సెక్రటరీ ఎం. కిరణ్ కుమార్ చార్జి లు బాధ్యతలను స్వీకరించారు. అనంతరం దేవరకొండ సాయి శివ గార్డెన్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనా వద్ద బాలునాయక్ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాయిని జమున రెడ్డి,తగుళ్ళ సర్వయ్య(వైస్ చైర్మన్)(బీసీ) డైరెక్టర్లు. దేప సుదర్శన్ రెడ్డి(ఓసి), మాధవరం గోవర్ధన్ రావు(ఓసి), . పగిడిమర్రి రఘురాములు (బీసీ). పెద్దిశెట్టి సుధాకర్(బీసీ), భూతం సైదులు(ఎస్సీ), దస్తగిరి(మైనారిటీ) నేనావత్ కేశ్య నాయక్(ఎస్టీ), వాంకునావత్ తావుర్య నాయక్(ఎస్టీ), మేకల దీప(బీసీ), గుండెబోయ రాంబాబు(బీసీ), ట్రేడర్స్ కాయితి నారాయణ్ రెడ్డి. దొడ్డి సుధాకర్, ఎక్స్ అఫిషియో, జాలె నరసింహా రెడ్డి(పిఏసిఎస్ చైర్మన్- చిత్రియాల).



# సేవా రత్న నేషనల్ అవార్డును అందుకున్న పగిడిమర్రి సతీష్ చంద్ర

### భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలి
### సతీష్ చంద్రను అభినందించిన పద్మశాలి సంఘం
### శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీ
### సమాజ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తరిస్తున్న పగిడిమర్రి సతీష్ చంద్ర







దేవరకొండ నీలగిరి వార్త

సేవకు వయస్సుతో సంబంధం లేదని సేవ చేయాలనే గుండె నిండా మనస్సుఉంటే చాలు.. తన దాత ృత్వాన్ని విస్తరిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవరత్న నేషనల్ అవార్డు -2024 సంవత్సరమునకు గాను నల్లగొండ జిల్లా దేవరకొండ మండలానికి చెందిన పగిడిమర్రి సతీష్ చంద్ర అందుకున్నారు.అక్టోబర్ 6వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి లో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 8వ నేషనల్ కానారేన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమనియన్ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ సందరరేగా నల్ల రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ %ఽ% మైనారిటీ ల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంగసేవకులకు,రచయితలకు,కవులకు స్వఛరేద సంస్థలకు ఈ అవార్డులను అందజేస్తునట్టు తెలిపారు.సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కేరళ,కరా□టక మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600 మంది డెలిగేట్స్ ఈ కానారేన్స్ కి హాజరయ్యారు.అవార్డు అందజేసిన వారితో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి.విష్ణు వర్ధన్,కమిటీ సభ్యులు యం యం గౌతం, తాటికంటి ఐలయ్య,డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,నిగులపు లింగన్న యం నాగరాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా అభినందనలు తెలియజేసిన పద్మశాలి సంఘం మార్కండేయ స్వామి దేవాలయం కమిటీ

దేవరకొండ పద్మశాలి సంఘం నాయకులు అధ్యక్షులు తిరందాసు కృష్ణ య్య ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘు రాములు కోశాధికారి పులిజాల శ్రీనివాసులు శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరిపల్లి ఎల్లయ్య జయలక్ష్మి. పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ముసిని అంజన్ కుమార్,తదితరులుశుభాకాంక్షలు తెలియజేశారు.

# మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### మార్కెట్ కమిటీ చైర్మన్ సమిష్టి నిర్ణయాలతో
### మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలి
### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఉదయం 10:30 కు అధికారికంగా నాయిని జమున రెడ్డి తోపాటు పాలకవర్గం మార్కెట్ కమిటీ కార్యాలయంలో చార్జి తీసుకున్నారు. చార్జి తీసుకున్న అనంతరం పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో నిర్వహించిన దేవరకొండ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహచర ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కలిసి ప్రమాణ స్వీకారం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాయిని జమున మాధవ రెడ్డి,వైస్ చైర్మన్ గా తగుళ్ళ సర్వయ్యతో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కష్టకాలంలో కూడా పార్టీలు మారని వారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం జరిగిందని, యువకుడైన నాయిని జమున మాధవ రెడ్డి ని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు. మార్కెట్ పరిధిలోని పలు మండలాల పార్టీ నాయకులకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### యతి నరసింహా ఆనంద్ సరస్వతి పై కఠిన చర్యలు తీసుకోవాలి
### జామియా ఉలేమా ఏ హిందూ ఈద్ హు కమిటీ ఆధ్వర్యంలో నిరసన శాంతి ర్యాలీ
### ఆర్డీవో కార్యాలయంలో సిఐ నరసింహులు కు వినతి పత్రం అందజేసిన మత పెద్దలు





దేవరకొండ నీలగిరి వార్త

హజరత్ మహమ్మద్ ప్రవక్త పై అవమానకర తప్పుడు, అనుచిత వ్యాఖ్యలు చేసి యావత్ ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీసిన ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ కు చెందిన యతి నర్సింగ్ ఆనంద్ సరస్వతిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం జమియా ఉలేమా ఏ హిందూ మరియు ఈద్గాహు కమిటీ దేవరకొండ ఆధ్వర్యంలో మక్కా మసీదు నుండి పెద్ద దర్గా వరకు శాంతి ర్యాలీని నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద మాట్లాడి ఉత్తరప్రదేశ్ కు చెందిన యతి నరసింహ ఆనంద్ సరస్వతి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐ నరసింహులకు వినతిపత్రం అందించారు. ఈ సందరరేగా ముస్లిం మత పెద్ద ముక్తి జావిద్ హుస్సేన్ సయ్యద్ అజిముద్దీన్ ముక్తి రిజ్వాన్ అహ్మద్ ఎండి ఇలియాస్ పటేల్ ఫారుక్ మౌలానాలు మాట్లాడుతూ ముస్లింలు మతసామరస్యానికి ప్రతికగా అనేక పండగలను సైతం నిర్వహించుకుంటారని కొందరు వ్యక్తులు కావాలనే ఉద్దేశపూర్వకంగా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్పుడు వాక్యాలు చేస్తూ ఇతర మతాల మనోభావాలను దెబ్బతీస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్తి జావేద్ హుస్సేన్ సయ్యద్ అజీముద్దీన్ ముక్తి రిజ్వాన్ అహ్మద్ ఎండి ఇలియాస్ పటేల్ ఫారుక్ మౌలానా నజీర్ మౌలానా అనుసరి కలీం సాలర్ కాదిర్ మహమ్మద్ ఫయాజ్ ఎండి జాఫర్ ఖాన్ మహమ్మద్ షబ్బీర్ మహమ్మద్ అలీ మౌలానా మొహమ్మద్ షాదాబ్ ఉమెన్ మౌలానా సయ్యద్ మోహిన్ పాషా సయ్యద్ దస్తగిరి కాజా వెయ్యి మంది ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రులు

### ఐదవ రోజు శ్రీ వాసవి మాత పార్వతీదేవి
### రాజేశ్వరి మాత శాకంబరీ
### విజేతలకు బహుమతులు అందజేసిన
### సముద్రాల కృష్ణయ్య విజయలక్ష్మి దామర
### భరతయ్య విజయ
### ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్న
### ప్రసాదం
### సాయంత్రం పల్లకి సేవ



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహెూత్సవంలో భాగంగా 45వ రోజు సోమవారం శ్రీ వాసవి మాత పార్వతి దేవి అలంకారంతోను రాజేశ్వరి మాత శాకాంబరి అలంకారంతో భక్తులకు దర్శనమి చ్చాయు. ఉదయం 5 గంటలకు సుప్రభాతం 11.30 నిమి షాలకు సహస్ర కుంకుమార్చన 1 గంటలకు ఆమనగల్ పీఠాధిపతులు శివానంద స్వామి ఆధ్వర్యంలో ప్రవచనాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవడానికి క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు క్విజ్ లో గెలిచిన వారికి సముద్రాల కృష్ణ య్య విజయలక్ష్మి దామెర భరతయ్య విజయ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు పానుగంటి మల్లయ్య దొడ్డి వెంకటేశ్వర్లు దొడ్డి అశోక్ వాసవి కళ్యాణమండపం కార్యదర్శి గుద్దేటి జంగయ్య కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉప్పల శ్రీనివాసులు గట్టు మోహనయ్య కుంచకూరి అశోక్ గార్లపాటి దామోదర్ కుంచకూరి వెంకటేశ్వర్లు ఆలంపల్లి సూరయ్య పొంగునూరు శ్రీనివాసులు షీలా ధర్మయ్య వాసవి మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన హెయిర్ స్టైల్ షాప్ ప్రారంభం



మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 8

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నూతన హెయిర్ స్టైల్ షాపును ప్రారంభించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో సోమవారం హై స్కూల్ ఎదురుగా అంబేద్కర్ చౌరస్తాలో అభిరామ్ హెయిర్ స్టైల్ షాపును ప్రారంభించారు ఇట్టి ప్రారంభోత్సవానికి మద్దిరాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మద్దిరాల గ్రామ ప్రజలకు ఇది ఒక చక్కటి అవకాశం అన్నారు గ్రామ ప్రజలు ఎక్స్ రోడ్డుకు వెళ్లి చేయించుకునే పని లేకుండా మన గ్రామంలోనే హెయిర్ కటింగ్ షాప్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అనుభవం ఉన్నటువంటి ప్రోప్రైటర్ కొత్తపెల్లి శేఖర్ చిన్నారులకు యువకులకు పెద్దవాళ్ళకు కావలసిన అన్ని రకాల మోడల్స్ లలో అనుభవం ఉన్నందున గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మద్దిరాల గ్రామశాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్ నరేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కసనబోయిన లింగమూర్తి మాజీ విద్యాకమిటీ చైర్మన్ భూతం వీరన్న దండంపెల్లి ఉమేష్ మేడిదల అనిల్ జక్కి కోటేష్ కొడిశాల వెంకన్న జక్కుల ఆంధ్రయ పాక సోమయ్య పాల్గొన్నారు.

# డీజే లకు అనుమతి లేదు: ఎస్సై

నాంపల్లి నీలగిరి వార్త ఆక్టోబర్ 07:



జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో లౌడ్ స్పీకర్లు డీజేలో వినియోగంపై ఈనెల 14 వరకు నిషేధం విధించినట్లు సబ్ ఇన్స్పెక్టర్ మొగుళ్ల శోభన్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు డిజేల నుంచి ఉన్నతమయ్యే అధిక డేసి బుల్స్ వల్ల మానవ ఆరోగ్యం పై ప్రభావం పడుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కు వీటిని నిషే ధిస్తూ నిబంధన అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# మండల వ్యాప్తంగా డీజేలు నిషేధం

### ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 07



మునగాల: సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా డిజేల వాడకంపై నిషేధం విధిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేటి నుండి అక్టోబర్ 15 వరకు మండల వ్యాప్తంగా డిజేల వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వారు విలేకరుల సమావేశంలో మా ట్లాడు తూ, డీజే బాక్సుల ఏర్పాట్లు వల్ల భారీ శబ్ద కాలుష్యంతో బహిరంగ ప్రవేశాల్లో సంచరించే ప్రజలఆరోగ్యానికి తీవ్ర హాని చేస్తున్నందువల్ల రాష్ట్ర పోలీస్ శాఖ డిజేలపై నిషేధంవిధించడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా ఈనెల 15 వరకు దుర్గాదేవి అమ్మవారి ఉత్సవాలు దసరాఉత్సవాలలో, మండల వ్యాప్తంగా ఎక్కడకూడా డీజేల వాడకం లేకుండా పూర్తిస్థాయిలో స్థానిక పోలీస్ యంత్రాంగం నిఘా నిర్వహిస్తామనివారుతెలిపారు. అదేవిధంగా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో ఉప యోగించే డీజేలతో సహా అధిక వాల్యూం సౌండ్ ఎమిటింగ్ సిస్టంల వినియోగంపై నిషేధంవిధిస్తున్నట్లు వారుతెలిపారు. బహి రంగ ప్రదేశాల్లో డీజేలనుంచి ఉత్పన్నమయ్యే అధిక డేసి బుల్స్ కారణంగా మానవ ఆరోగ్యం మానసిక ఆరోగ్యం పై ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగిందన్నారు,ఈనిషేధ ఉత్త ర్వులను చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కట్టనే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు, ఈ విషయంలో పోలీసు వారికి మండలప్రజలు,యువత సహకరించాలనివారు సూచించారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా నియామకమైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని సోమవారం రోజున తన స్వగ ృహంలో బీబీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుఛరే అందించి శాలువా తో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ భూమాగౌడ్, మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు అరుణ్ శర్మ పాల్గొన్నారు.

## దుబాయ్‌లో బతుకమ్మ, దసరా ఉత్సవాలు

### ముఖ్య అథితిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దుబాయ్‌లో ఈటిసిఏ గల్ే తెలంగాణ సంఘం స్పార్క్ మీడియా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అబుదాబిలో టాడ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పాల్గొన్నారు గల్ేకార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మేలు గల్ేబోర్డు పై చర్చించిన ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గల్ేకార్మికుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి గల్ేకార్మికుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గల్ేలో మరణిస్తే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నాం తెలంగాణ గురుకులలో గల్ే కార్మికుల పిల్లలకు సీట్లు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.అరబ్ దేశాలలో సైతం బతుకమ్మ వేడుకలు జరపడం భావితరాలకు మనం ఇచ్చే మంచి సంస్కృతి అని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలుపరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### ముఖ్యమంత్రి కార్యాలయం సీనియర్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు పరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సీనియర్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున కామారెడ్డి కలెక్టరేట్ లో కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఫ్యామిలీ డిజిటల్ కార్డు నిర్వహిస్తున్నామని, ప్రతీ కుటుంబం యొక్క సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ధాన్యం సేకరణ, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. తొలుత సి. ఎం. ఒ. అధికారికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివ ృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కమీషనర్ సుజాత, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి నియోజకవర్గం:

లింగపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ వాళ్ళ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి (మొంబాజీపేట తండా ) వెల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ .

# ఒకే మండపంలో కొలువుదీరిన అష్టదశ శక్తి పీఠాలు

### 20 లక్షల వ్యయంతో ఏర్పాట్లు..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అమ్మవారి సేవ లో భక్తులు నిమగ్నమైనారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మొదలుకొని పట్టణం వరకు దుర్గాదేవి, సరస్వతి అమ్మ వారి విగ్రహాలను సర్వంగ సుందరంగా తీర్చిదిద్దిన మండపాల్లో ప్రతిష్టాపన చేసుకుని తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, నిత్య యజ్ఞం, అమ్మవారికి ఓడి బియ్యం, వస్త్రాలు, గాజులు సమర్పించి అమ్మవారి దయ తమ మీద ఎప్పటికీ ఉండాలంటూ మహిళలు కోరుకుం టున్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే మండపంలో దుర్గ మాత, లేక సరస్వతి మాత విగ్రహాలను ప్రతిష్టాపన చేసి దేవి నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు కమిటీ నిర్వాకులు. కానీ కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ దేశాయిపేట దుర్గ భవాని కమిటీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా ,ఆ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారం, దాతల సహకారం, యువతి యువకుల సహకారంతో భక్తులకు ఒకే చోట అష్టదశ శక్తి పీఠాలను దర్శించుకోవడానికి, భిన్నంగా ఆలో చించి వారి ఆలోచన ఆచరణలో పెట్టారు. ఒకే మండపంలో అష్టదశ శక్తి పీఠాలు అమ్మవార్లను ప్రతిష్టించారు. ఈ 18 శక్తి పీఠాలను దర్శించుకోవాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. దేశవ్యాప్తంగా 18 శక్తి పీఠాలు ఉన్నాయి. ఈ శక్తి పీఠాలను దర్శించుకుంటే ఎంతో మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. కానీ దేశవ్యాప్తంగా ఉన్న అష్టదశ శక్తిపీఠాలను దర్శించుకోవడానికి అందరికీ అవకాశం లభించదు. శక్తిపీఠాలను దర్శించాలని ఆలోచన అప్పటికి దేశవ్యాప్తంగా ఉన్న 18 అమ్మవారి శక్తి పీఠాలను దర్శించుకోవాలంటే లక్షలతో కూడుకున్న పని. దీనిని ఆలోచించారు దేశాయిపేట్ గ్రామస్తులు, దుర్గ భవాని కమిటీ సభ్యులు ఇంకేముంది ,తమ గ్రామంలోని 18 శక్తి పీఠాలను ప్రతిష్టించాలని నిరయించుకున్నారు. దాతలు ముందుకు వచ్చారు, గ్రామస్తుల సహకారం లభించింది, యువత, యువకులు అందరి సహకారం అందించడంతో దేవీ నవరాత్రులు ఉత్సవ భాగంగా ఆ గ్రామంలో అష్టదశ శక్తి పీఠాల అమ్మవార్లను ప్రతిష్టించారు. శ్రీ శాంకారి దేవి (శ్రీలంక). శ్రీ కామాక్షి దేవి (తమిళనాడు కంచి). శ్రీ శ ృంకాల దేవి (గుజరాత్). శ్రీ చాముండేశ్వరి (కర్ణా టక మైసూర్). శ్రీ జోగులాంబ దేవి, (ఆంధ్రప్రదేశ్ అలంపూర్). శ్రీ భ్రమంబ దేవి ,(ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం). శ్రీ మహాలక్ష్మి దేవి ,(మహారాష్ట్ర సోలాపూర్). శ్రీ ఏకవీరిక దేవి ,(మహారాష్ట్ర నాందేడ్). శ్రీ మహాంకాళి దేవి ,(మధ్యప్రదేశ్ ఉజ్జయిని). శ్రీ పులిహుతిక దేవి. (ఆంధ్రప్రదేశ్ పిఠాపురం). శ్రీ గిరిజా దేవి. మనము (ఒరిస్సా కటక్). శ్రీ మణికంబదేవి ,(ఆంధ్రప్రదేశ్ ద్రాక్షరామం). శ్రీ కామాప్ప రూప దేవి, (అస్సాం ). శ్రీ మాధవేశ్వరీ దేవి ,(ఉత్తర ప్రదేశ్ ప్రయోగ). శ్రీ వైషవ దేవి (హిమాచల్ ప్రదేశ్ ,జ్వాలా). శ్రీ సర్వ మాంగల్య గౌరీ, (బీహార్ గయ). శ్రీ విశాలాక్షి దేవి (ఉత్తర ప్రదేశ్ వారణాసి). శ్రీ సరస్వతి దేవి (కాశ్మీర్). ప్రాంతాలు చెందిన శక్తి పీఠాల విగ్రహాలను దేశాయిపేట్ గ్రామంలో దేవి మండపాల్లో ఒకే చోట ప్రతిష'ం వల్ల భక్తులు ఈ అష్టాదశ శక్తి పీఠాలు దర్శించుకోవడానికి బారులు తీరుతున్నారు. అంత దూరం వెళ్లి అమ్మవారిని కల్లారా చూడకుండా ఇక్కడ అదే అవతారంలో వెలిసిన శక్తి పీఠాల అమ్మవారిని దర్శించుకోవడం, తమకెంతో మహాభాగ్యం కలుగుతుందంటూ భక్తులు తమలోని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎక్కడ కూడా ఈ విభిన్న రీతిలో అష్టదశ శక్తి పీఠాల ఒకే మండపాల్లో ఏర్పాటు చేయలేదు. కానీ చిన్న గ్రామమైన గ్రామస్తుల సహకారం, యువత యువకుల సహకారం, గ్రామ పెద్దల తోడు ఉండడం వల్ల వారికి సాధ్యమైంది. ఒకటి కాదు రెండు కాదు నిమజ్జనం జరిగే వరకు 25 లక్షల రూపాయల ఖర్చవుతుందని నిర్వాహకులు తెలిపారు. కొంతమంది దాతలు ముందుకు రావడం వల్ల ఇది సాధ్యపడిందని, దుర్గాదేవి కమిటీ నిర్వాకులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అష్టదశ శక్తి పీఠాలు అమ్మవారి రూపాలను చూపించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాకులు తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి అల్పాహారం.హాభక్తులకు అందిస్తున్నారు. ఈ అష్టదశ శక్తి పీఠాలను దర్శించుకోవడానికి కేవలం బాన్స్వాడ నియోజకవర్గ ప్రజలే కాకుండా ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో దేశాయిపేటలో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుంది. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఈ శక్తి పీఠాలను దర్శించుకుని అమ్మవారిలకు ఓడిబియ్యం, గాజులు, వస్త్రాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. దేశాయిపేట గ్రామం పండుగ వాతావరణం కనిపిస్తుంది.

## బీజేపీ బీసీల పార్టీ

- ఒక బీసీ నీ ప్రధానిని చేసిన ఘనత బీజేపీకి దక్కుతుంది
- బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం
- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటుచేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, కొత్త బస్ స్టాండ్ వద్ద ఓబీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ న మోదు కార్యక్రమం బీజేపీ పక్క బీసీల పార్టీ అని ఒక బీసీ నీ ప్రధానిని చేసిన ఘనత బీజేపీకి దక్కుతుందనీ అ న్నా రు. బీసీలు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలి విజ్ఞప్తి చేశారు. బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రంజిత్ మోహన్, ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు భరత్, కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు గంగారాం, లక్ష్మిపతి, రాజలింగం, గోవర్ధన్, నర్సింలు, రమేష్, రాజయ్య, ఓబీసీ నాయకులు పాల్గొన్నారు.



## శారదామాత ఆదిశంకర దేవాలయంలో అన్నదానం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శారదా మాత ఆదిశంకర దేవాలయంలో శారద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజున ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకి జనని మణిద్వీపవాసిని కామా రాత్పుర వాసిని జగద్గురువులు శ్రీశ్రీ శ ృంగేరి భారత తీర్థ మహాస్వామి వారి తత్కర కమల సంజాతుల మరియు భారతీ స్వామి వారిచే కొంగు బంగారమైన శారదా మాత ఆదిశంకర దేవాలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .ఈ సందరరేగా సోమవారం రోజున అమ్మవారిని అన్నపూర దేవి అవతారంలో అనంతరం ఈ సందరరేగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు పట్టణవాసులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.వేద పండితులు ఆంజనేయ శర్మ, అజయ్ పాండే, శారద ఆది శంకర దేవాలయ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, కార్యదర్శి రా మిరెడ్డి, కోశాధికారి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు,రాజుగం బీరరావు, పాండురంగారావు, పెంటయ్య, ఆలయ డైరెక్టర్లు రమేష్,సందీప్,అహెూబిలం శ్రీనివాస్, డిష్ భాస్కర్, కిషోర్చందు,కొండ బైరయ్య, శ్రీధర్, కారంగుల లోకో రెడ్డి,కారంగుల అశోకరెడ్డి ఇతర సభ్యులుకాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఖరీఫ్‌కి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఖరీఫ్ 2024-25 కాలానికి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొనుగోలు కేంద్రాల వచ్చే ధాన్యం ను ఏరోజు కారోజు మిల్లులకు తరలించాలని అన్నారు. తరలించిన ధాన్యం వివరాలను (%ాజూఎం%) ఆన్ లైన్ ప్రోక్యూర్మెంట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ లో వెంటనే నమోదు చేసి 48 గంటల్లో రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. దొడ్డు, సన్న రకం ధాన్యం వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. పెండింగులో ఉన్న సిఎంఆర్ బకాయిలను త్వరితగతిన పూర్తి చేయాలని, లేకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, రైస్ మిల్లులు సంఘం లో కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు పప్పుల రాజేందర్, కార్యదర్శి కె. సంతోష్ కుమార్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారుని సమస్యను పరిశీలించి సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకోవడం జరుగు తుంది. ఆయా అర్జీదారునికి తన దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురిం చి సమాచారం అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. సోమవారం రోజున 82 దరఖాస్తులు రావడం జరిగిందని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివ ృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవానీదేవీ శరన్నవరాత్ర ఉత్సవములు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన అమ్మలగన్న మాయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతి స్వరూపిణీ శ్రీ భవానీ (భువనేశ్వరి) అమ్మవారి శరన్నవరాత్ర ఉత్సవములని పురస్కరించుకొని భవానీ అమ్మవారిని సోమవారం ఐదవ రోజు స్కంద మాతగా మరియు శ్రీ మహాచండీ స్వరూపముగా అలంకరించి ప్రాతఃకాలము నుండి విశేష అభిషేక కుంకుమార్చన పూజాకార్యక్రమములు జరిగినవి. ఈ కార్యక్రమములో అర్చకులు, కమిటి సభ్యులు మరియు భక్తమహాశయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించి జగన్మాత క ృపకు పాత్రులైనారు. దివ్య ముగా అలంక ృతురాలై భక్తకోటిని అనుగ్రహిస్తున్న జగన్మాతను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందినారు. ఈ కార్యక్రమంలో యజ్ఞం సంపత్కుమార శర్మ (ప్రధానార్చకులు) మంచి రవి (చైర్మన్), బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి), సుతారి అంజయ్య (కోశాధికారి), మరియు కార్యవర్గ సభ్యులు, మరియు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు దేవీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రులు

**5వ రోజు శ్రీ మహా చండీ మాత దేవి అవతారంలో భక్తులకు దర్శనం**

**పూజలో పాల్గొన్న దంపతులు పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**మధ్యాహ్నం అన్నప్రసాదం వితరణ**

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రులు**



దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఐదవ రాజు శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం శ్రీ మహాకాళి మహా మహా చండి మాతగా దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చిందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల దనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు దంపతులు పెద్ద ఎత్తున హాజరై పూజలో పాల్గొన్నారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు మధ్యాహ్నము అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య ,ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, లతోపాటు నీల లక్ష్మయ్య కొండమల్లేపల్లి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న ,ఆదివారం పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు నీల లక్ష్మయ్య ప్రేమలత , నాగభూషణం ప్రవళిక, ఎచ్చ శ్రీరాములు లక్ష్మి, బురుగు అరుణ్ కుమార్ సంధ్యారాణి, నీల విజయ్ లహరి, చంద ధనంజయ పద్మ,లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మునగాలలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

**గ్రీవెన్స్ డే లో వినతిపత్రం అందజేసిన సామాజిక కార్యకర్త గంధం సైదులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 07



మునగాల:మునగాల మండల కేంద్రంలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు గ్రీవెన్స్ డే లో తహసిల్దార్ మరియు మునగాల గ్రామ ప్రత్యేక అధికారి వలిగొండ ఆంజనేయులుకి వినతిపత్రం అందజేయడం జరిగింది.గత కొన్ని నెలల నుంచి వీధిలైట్లు వెలగక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ ఉండటంతో చీకట్లో ప్రజల మీదకు ఎగబడుతు కరుస్తూ ఉన్నాయి.మరో రెండు మూడు రోజుల్లో గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ జాతర ఉన్నందున ప్రభ బండ్లు, అమ్మవారు ఇంటింటికి వచ్చి పసుపు,కుంకుమలు స్వీకరించే కార్యక్రమం ఉన్నందున ఆ తర్వాత దసరా, దీపావళి పండుగలు ఉన్నందున తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ప్రపంచం అంత ప్రతిఘటించాలి

**వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జి కడారి రాములు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఇజ్రాయేల్-పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం విషయమై వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జి కడారి.రాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ తీవ్రవాదం పేరుతో జరుగుతున్న జనహననం ఆపాలని తీవ్రవాదం ఎక్కడున్నా దాన్ని నిర్మూలించాలి కానీ దాని పేరు చెప్పి సామాన్య జనాన్ని పిల్లలు వ ృద్ధులు మహిళలు ఇబ్బందులు కాకుండా వారి జీవనం అస్తవ్యస్తం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రపంచ దేశాల పైన ఉందని అంతర్జాతీయ సమాజం దీనిపైన ద ృష్టి సారించాలని సామాన్య జనానికి నీరు ఆహారం విద్య వైద్యం వసతి సౌకర్యాన్ని నిరోధించే హక్కు ప్రపంచంలో ఎవ్వరికీ లేదని మానవ హక్కుల హననం ఆపాలని అన్నారు.ఘాజ స్ట్రిప్ పైన యుద్ధం వలన సామాన్య జనం వారి ప్రాథమిక హక్కును కోల్పోయారని అన్నారు ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు లేకుండా తీవ్రవాదాన్ని అంతం చేస్తూ ఇతరుల సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ యుద్ధంలో మరణించిన సామాన్య జనానికి సీపీఐ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని కడారి రాములు అన్నారు వేములవాడ బ్రిడ్జి పక్కన అమరవీరుల స్తూపం వద్ద వేములవాడ సిపిఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి కోరపు క్రాంతి కుమ్మరి లక్ష్మణ్ రాజన్న నామాల శీను రాజు వేములవాడ రూరల్ మండలం కార్యదర్శి శీలం నర్సయ్య మల్లేశం దేవరాజ్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు

**24 గంటలలో ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్7:

ఖరీఫ్ 2024-25 సీజన్ లో జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ కలెక్టర్ మ ృణాల్ శ్రేష' తో కలిసి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర□యించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో అంచనా ప్రకారం 3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనాతో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ ృవీకరణ చేసి కొనుగోలు కేంద్రాల మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో సన్న రకం, దొడ్డు రకం ధాన్యం దిగుబడి అంచనాలను బుధవారం నాటికి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యానికి,



దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మూడు, నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఒక మండల స్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించామని అన్నారు. మండల స్థాయి అధికారులు వారి పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించి స్థలం అనుకూలత, మౌళిక వసతులు (వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టారాలీన్), గన్ని సంచులు నాణ్యత పరిశీలన చేయాలని అన్నారు. ప్రతి రోజు మండల అధికారులు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియ తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్ ఏర్పాటుచేసి, దానిపై సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు 24 గంటలలో తరలించాలని, లేని పక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని, ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోను తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేం ద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై మండల ప్రత్యేక అధికారికి సంపూర□ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సరిహద్దుల నుంచి మన జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు, నీడ మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్త ృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని కలెక్టర్ సూచించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, ఆదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపీవోలు లు, డిపిఎం లు, కొనుగోలు కేంద్రాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శరన్నవరాత్రులు



**ఐదవ రోజు మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం**

**కూరగాయలతో శాకంబరీ దేవి అలంకరణ**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించినటువంటి శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి మహోత్సవంలో ఐదవ రోజు దుర్గామాత శ్రీ మహా చండి మాతగా భక్తులకు దర్శనమిచ్చింది దర్శనమిచ్చిందని ఆలయ కమిటీ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సరిపోతు శ్రీరాములు అధ్యక్షులు వనం జగదీశ్వర్, చేరిపెల్లి యల్లయ్య, మసన మణిదీప్ తెలిపారు. ఉదయం అమ్మవారి వారికి ఆలయ పురోహితులచే అర్చనలు అభిషేకలు నిర్వహించి సహస్ర అభిషేక పూజలు, "ప్రత్యేకంగా అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో శ్రీ శాకంబరీ మాతగా అలంకరణ చేసి పూలతో పుష్పాభిషేకాలు" ఘనంగా పూజా దంపతులు భక్తులు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు అందించి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు . ఐదవ రోజు భక్తులు భారీగా హాజరవుతున్నారని పట్టణం లోనే దుర్గామాత దేవాలయం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబడిందని తెలిపారు ప్రతి శుక్రవారం అమ్మవారికి వందలాదిగా మహిళలు పూజలు నిర్వహించి కోలిన కోరికలు నెరవేరే అమ్మవారి దేవాలయంగా ప్రతిష్టకు ఎక్కిందని తెలిపారు . సాయంత్రం శ్రీ దుర్గా మాత అమ్మవారిని భక్తులచే భజనలు కోలాటాలతో పల్లకి సేవ నిర్వహించినట్లు తెలిపారు.

## సిపిఎం పార్టీశాఖ మహాసభలకు హాజరైన మల్లు నాగార్జునరెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 07





మునగాల: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభలు వెంపటి బ్రహ్మం షేక్ ఖాజాబీ అధ్యక్షతన జరిగినవి ఈయొక్క మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, హాజరై మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ బీజేపీ 400 సీట్లకు పైగా గెలుస్తుందని ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పినప్పటికీ గత రెండు పర్యాలు గెలిచినప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి అమలు చేయని కారణంగా అయోధ్యలో రామ మందిరం కట్టిన మేమే గెలుస్తా మనే ధీమాతో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు వారి యొక్క వ్యతిరేకతను ఓటు ద్వారా నిరూపించుకున్నారు చావు దప్పికన్ను లొట్టబోయిన సందరరేగా ఇతర పార్టీల బలంతోనే మళ్లీ మూడోసారి ప్రధాన మంత్రి కావడం జరిగింది అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చేముందు ఆరు పథకాలను అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదని చెప్పినారు ముఖ్యంగా రైతు రుణమాఫీ దాదాపు సగం మంది రైతులకు మాత్రమే ఇచ్చి మిగతా వారికి రుణమాఫీ కానీ కారణంగా రైతుల్లో తీవ్ర ఆందోళన గురవుతున్నారు ప్రభుత్వాల మెడలు ఉంచే దమ్ము ఒక కమ్యూనిస్టులకు మాత్రమే ఉన్నాయి అని చెప్పినారు అనంతరం జగన్నాథపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వెంపటి లక్ష్మయ్య వెంపటి రాములు అమర గాని కనకయ్య ఎల్లావుల సైదులు అనువారు జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి గారి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరినారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది తదనంతరం నూతన గ్రామశాఖ కార్యదర్శిలుగా షేక్ ఖాజాబీ, భూతం వెంకన్న, ద్రైద సైదులు, తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గ్రామ కమిటీ కార్యదర్శిగా వెంపటి వీరబ్రహ్మం,ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, జూలకంటి కొండారెడ్డి, బచ్చలకూరి స్వరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష సమావేశం

**పాల్గొన్న తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు**

**ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 07

మునగాల: మండలకేంద్రంలో స్థానికతహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సమీక్ష సమావేశంలో ఆశాఖ సంబంధించిన అధికారులకు ప్రభుత్వఆదేశాలమేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనిఅధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలుశాఖఅధికారులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 07

మునగాల:మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామంలో కనకదుర్గమ్మ గుడిదగ్గర ఉన్నటువంటి అమ్మవారి దగ్గర దేవీ నవ రాత్రులు ఉత్సవాల్లో భాగంగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మునగాల సీ.ఐ రామక ృషా□రెడ్డి, ఎస్సై బి ప్రవీణ్ కుమార్, వారు మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మ దుర్గమ్మ తల్లి ప్రజలను సల్లగా చూడాలని ఎటువంటి కష్టాలు రాకుండా తన భక్తులను చల్లగా చూడాలని వారుకోరారు,ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జమ్మిరెడ్డి మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ గురూజీరోశయ్య, కోదాడ నియోజకవర్గం బీసీయువజన సంఘంనాయకులు గడ్డం లక్ష్మి నారాయణ,నాగిరెడ్డి లచ్చిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోటిరెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం నూతన బ్రిడ్జి పనులు పూర్తి చేసిన నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు

లక్ష్మణరావు ఠాకూర్.
నీలగిరి వార్త ఎల్లారెడ్డి:



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో గత మూడు రోజులుగా బ్రిడ్జి పనులు కొనసాగుతు న్నాయి. ఇంకో రెండు రోజులు కొనసాగుతాయని గ్రామస్తులు సహ కరించగలరని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ రావు ఠాకూర్ విజ్ఞప్తి చేయడం జరిగింది .

# 150మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ

**1261 రోజులుగా పేదలకు అన్నదానం**

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1261 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున రాజన్న ఆలయాము వద్ద ఉన్న పేదలకు భక్తులకు అన్నార్తులకు 150 మందికి స్వీటుతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా శరన్నవరాత్రుల సందరరేగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో బొల్లం రవి లాస్య మరియూ వీరి కుమారుడు చిరంజీవి సాత్విక్ రాజ రాజేశ్వరునికి ప్రీతికరమైన రోజు సోమవారం సందరరేగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామ దుగు శ్రీలత కుమారులు కోడళ్లు రావ ుడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామదుగు శిరీష సాయిచంద్ర రామ దుగు శర్వాణి రవిచంద్ర ఉన్నారని అన్న దానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్ చల్లా సత్తయ్య నక్క వేణు గొండ ప్రసాద్ రాహుల్ నిజం దినపత్రిక ప్రతినిధి దురిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.